నవతెలంగాణ

1

వరంగల్

బుధవారం | ఫిబ్రవరి 07, 2024 | www.navatelangana.com


## రైతులకు పంట నష్టం వెంటనే విడుదల చేయాలి

**నవతెలంగాణ-నల్లబెల్లి**

రైతులకు ఏప్రిల్ లో జరిగిన వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంట లకు పంట నష్టపరిహారం వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి విడుదల చేసి రైతులకు వెంటనే అందించాలని అన్నారు. మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శ న్ రెడ్డి ఇంటి ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వడగళ్ల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు టిఆర్ఎస్ ప్రభుత్వం నర్సంపేట నియోజకవర్గంలో కెసిఆర్ ఎకరా కు పదివేల నష్టపరిహారం అందిస్తామని హామీ ఇవ్వగా మొదటి దశ రైతులకు చెక్కులు అందించాము. రెండవ దఫా రైతులకు చెక్కులు అందించే లోపు ఎన్నికల కోడ్ రావ డంతో నిలిచిపోయాయి నిలిచిపోయిన ఏప్రిల్ 2023 పంట నష్టపరిహారం నియోజకవర్గంలోని రైతు లకు యాసింగి పంటల సాగు కోసమైనా అందించాలన్నారు. నల్లబెల్లి మండలంలో 1619 మంది రైతులకు 1549 ఎకరాల నష్టపరిహారం రూ.1కోటి 74 లక్షల 90 వేలు అందించాలన్నారు.

## టెక్నికల్ సెంటర్ ఏర్పాటుపై సంబరాలు

**నవతెలంగాణ-కాశిబుగ్గ**



వరంగల్ నగరంలో టెక్నికల్ సెంటర్ (హాబ్) ఏర్పాటుపై మంత్రివర్గం ఆమోదం తెలపడం పట్ల మంగళవారం కాంగ్రెస్‌నాయకులు వెంకట్రామ జంక్షన్‌లో సంబరాలు జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ మాట్లాడుతూ టెక్నికల్ సెంటర్ ఏర్పాటుతో సూక్ష్మచిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అధునాతన సాంకేతికను సమకూర్చడం నైపుణ్యం కలిగిన మానవ వనరుల సష్టి, సాంకేతిక నైపుణ్య అభివద్ధి వ్యాపార సలహాలు అందించడం లాంటి అంశాల్లో ఈ టెక్నికల్ సెంటర్ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందేలా లాజర్, జంగం ప్రభాకర్, రామకష్ణ, శ్రీనివాస్, సర్దార్ సింగ్, ట్రైమర్, విశాల్ బాబు, సదానందం, రాజేందర్, నాగరాజు, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి అర్హుల గుర్తింపు షురూ..



- 15 నాటికి పూర్తి... అద్దె ఇండ్ల వారికి సైతం
- సన్నద్ధమవుతున్న అధికార యంత్రాంగం

**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

'గృహజ్యోతి' పథకాన్ని అమలు చేయడంలో భాగంగా మంగళవారం నుండి అర్హులను గుర్తించడంలో భాగంగా ప లు వివరాలను మీటర్ రీడింగ్ నమోదు చేయడంలో భాగంగానే సేకరించడం ప్రారంభించారు. ఈ ప్రక్రియ ఫిబ్రవరి 15వతేదీ వరకు కొనసాగనుంది. విద్యుత్ వినియోగ దారులందరూ ఆధార్‌కార్డు, రేషన్‌కార్డులను మీటర్ రీడింగ్ కోసం వచ్చే సిబ్బందికి చూపించి ఫోన్ నెంబర్‌ను కూడా మీటర్ సర్వీస్ నెంబర్‌కు లింక్ చేయించుకోవాల్సి వుంటుంది. అద్దెకు ఉంటున్న వారి వివరాలను సైతం సేకరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్దిదారుల అర్హతలను తెల్చగానే ఇప్పటికే సేకరించిన సమాచారంతో లబ్దిదారులను గుర్తించి వెంటనే వారికి 200 యూనిట్‌లలోపు విద్యుత్‌ను వినియోగించే వారికి ఫ్రీ కరెంటు ఇవ్వడానికి ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధికారుల అంచనా మేరకు 9లక్షల16వేల 658 మంది వినియోగదారులు 200 యూనిట్లలోపు వినియోగించే వారున్నారని పేర్కొన్నారు. ఫ్రీ కరెంటు భారం ఏటా రూ.25.85 కోట్లు పడనుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా రెండు పథకాలను ఇప్పటికే ప్రారంభించింది. త్వరలోనే 'గృహజ్యోతి' పథకం అమలు చేయడానికి సన్నద్ధమవుతుంది. ఈనెల 8వ తేదీన రాష్ట్ర శాసనసభ సమావేశాలు ప్రారంభం కానుండగా, ఈ సమావేశాల్లోనే ఈ పథకాన్ని ప్రారంభించే అవకాశమున్నట్లు తెలుస్తుంది. అద్దెకు వున్న వారి సమాచారం సైతం ప్రస్తుతం సిబ్బంది సేకరిస్తున్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే మార్గదర్శక సూత్రాల ప్రకారం అనంతరం లబ్దిదారులను గుర్తించి 200 యూనిట్లలోపు వినియోగదారులను గుర్తించి వారికి ఫ్రీ కరెంటు ఇవ్వనున్నారు.

### అద్దెకు వున్న వారి వివరాలు సేకరణ

అద్దెకు వుంటున్న వారి వివరాలను సైతం గృహజ్యోతి పథకం కింద సేకరిస్తున్నారు. రాష్ట్ర ప్రభు త్వం మార్గదర్శక సూత్రాలను విడుదల చేశాక, ఆ నియమ, నిబంధనల ప్రకారం పథకాన్ని వర్తింపచేయనున్నారు. ప్రస్తుతం విద్యుత్ వినియోగదారులందరీ వివరాలను మీటర్ సర్వీస్ నెంబర్‌కు లింక్ చేస్తున్నారు. ఈనెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు విద్యుత్ వినియోగదారుల నుండి ఆధార్, రేషన్‌కార్డు, సెల్ ఫోన్ నెంబర్‌లను సిబ్బంది విద్యుత్ మీటర్ సర్వీస్ నెంబర్‌తో అనుసంధానం చేస్తారు.

### ఏడాదికి రూ.25.85 కోట్ల భారం

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించే వారు సుమారు 9 లక్షల 16 వేల 658 మంది వున్నట్లు ఎన్పీడిసిఎల్ అధికారులు అంచనా వేశారు. ఈ పథకం అమలు చేయడం ద్వారా ప్రతియేటా రూ.25.85 కోట్ల భారం పడనుంది. ఈ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించి ఎన్పీడిసిఎల్‌కు ఆ నిధులను విడుదల చేస్తుంది. ఈ పథకాన్ని ఎప్పటి నుండి అమలు చేస్తారనేది తేలాల్సి వుంది. విద్యుత్ వినియోగదారులు ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేసే ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర శాసనసభ సమావేశాలు ఈనెల 8వ తేదీన ప్రారంభం కానుండడంతో శాసనసభలోనే సీఎం ఎ. రేవంత్‌రెడ్డి అమలు తేదీని ప్రకటించే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతుంది.

| జిల్లా | వినియోగదారులు | డిమాండ్ (కోట్లలో) |
|---|---|---|
| వరంగల్ | 2,26,902 | 7.00 |
| హన్మకొండ | 2,63,238 | 9.01 |
| జనగామ | 1,31,249 | 2.97 |
| భూపాలపల్లి | 1,36,071 | 3.35 |
| మహబూబాబాద్ | 1,59,198 | 3.52 |
| మొత్తం | 9,16,658 | 25.85 |

## మురికి కూపంగా మారిన చెరువులు

- జీడబ్ల్యుఎంసీ కమిషనర్ బెదిరింపులు సరికాదు
- చెరువుల పరిరక్షణ సొసైటీ అధ్యక్షుడు లక్ష్మణ్

**నవతెలంగాణ-కాశిబుగ్గ**



నగరంలోని చెరువులు గుర్రపు డెక్కలతో, వ్యర్థ పదార్థాలతో మురికి కూపంలో మారాయని చిన్నవడ్డేపల్లి చెరువు పరిరక్షణ సొసైటీ అధ్యక్షుడు పెరుమళ్ళ లక్ష్మణ్ అన్నారు. మంగళవారం కాశిబుగ్గలోని సొసైటీకార్యాలయంలో జరిగిన కార్యవర్గ అత్యవసర సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడుతూ వరంగల్ నగరంలోని చిన్న వడ్డేపల్లి చెరువు, మట్టెవాడ కోటచెరువు, ఉర్సు రంగసముద్రం భద్రకాళి చెరువు, కట్టమల్లన్న చెరువులలో గుర్రపు డెక్కలు విపరీతంగా పెరిగి ఆయా చెరువులు మురికి కూపంలో మారి, నీరు కలుషితమై దుర్వాసన వస్తుందన్నారు. ఇదే విషయంపై గత మూడు నెలలుగా వరంగల్ మున్సిపల్ కార్యాలయంలోని ప్రజావాణిలో అనేకసార్లు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో ఇదే విషయంపై కమిషనర్ రిజ్వాన్‌బాషాను ప్రశ్నించగా ఆయన తీవ్ర స్వరంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని, పరిరక్షణ సొసైటీ సభ్యులు మరోసారి ప్రజావాణికి రావద్దని, తమపై పోలీసులకు ఫిర్యాదు చేసామని హెచ్చరించినట్లు తెలిపారు. గత 15 ఏళ్లుగా చెరువులు, ప్రభుత్వ భూముల పరిరక్షణకు పోరాటం చేస్తున్న తమసభ్యులను అవమానించి, బెదిరించడం సరైనపద్ధతి కాదన్నారు. మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషాతో పాటు ఇతర అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, సిడిఎంఎ, మున్సిపల్ సెక్రెటరీలకు ఫిర్యాదు చేయనున్నట్లు లక్ష్మణ్ తెలిపారు. కార్యక్రమంలో చెరువుల పరిరక్షణ సొసైటీ ప్రధాన కార్యదర్శి సిలువేరు నగేష్, ఉపాధ్యక్షుడు పోతన వెంకటేశ్వర్లు, కార్యదర్శులు గణిపాక క్రాంతి, సిలువేరుశ్యామ్, కోశాధికారి మాడేటి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎన్పీడీసీఎల్ ఏడిఈ చంద్రమౌళి



**నవతెలంగాణ-పర్వతగిరి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన గృహ జ్యోతి పథ కాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియో గం చేసుకోవాలని, విద్యుత్ వి నియోగ దారులు 200 యూని ట్లు ఫ్రీకొరకు సంబంధిత లబ్ధిదా రులు రేషన్‌కార్డు నెంబర్, ఆధార్‌నెంబర్ తప్పనిసరి చూపించి లబ్ధి పొందాలని పర్వతగిరి ఏడిఈ చంద్రమౌళి తెలిపారు. మీఇంటికి కరెం టు బిల్లు కొట్టే సమయంలో ఆ కరెంట్ బిల్లు కొట్టే వారికి మీ రేషన్ కార్డునెంబర్ అనగా ఫుడ్ సెక్యూరిటీకార్డు, మీ ఆధార్‌నెంబరు చెప్పవలె నని తెలిపారు. అలాగే కిరాయికి ఉన్న వినియోగదారులు మీకు ఉన్న రేషన్‌కార్డుని ఆధార్‌కార్డు నెంబర్‌ని చెప్పాలని దానివల్ల కిరాయికి ఉన్న వినియోగ దారులకు కూడా ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఒక్క రేషన్‌కార్డుకి ఒక్క మీటర్ మాత్రమే లింక్ చేయగలరని, రేషన్ కార్డు లే ని వారు తర్వాత మళ్ళీ లింక్ చేయించుకోవచ్చని తెలిపారు.

ఒక ఇంట్లో రెండు మీటర్లు ఉన్న వారికి కేవలం ఒక్క మీటర్ కు మాత్రమే లింకు చేయడానికి అవకాశం వుంటుందని, ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ స ద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వీవోలు భవనాలను నిర్మించుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

**నవతెలంగాణ-నర్సంపేట**



కిందటి ప్రభుత్వం ఎస్‌డీఎఫ్ కింద మంజూరు చేసిన వీవో కమ్యూనిటీ హాళ్లను నిర్మితం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు. మంగళవారం పెద్ది వీవో మహిళా సంఘాలకు లేఖలు రాసి వి డుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో 452 ద్వారా 2023 అక్టోబర్ 4న అప్పటి ప్రభుత్వం ఎస్‌డీఎఫ్ కింద రూ.18.95 కోట్లను మంజూరు చేసిందని తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్‌లను జారీచేశారన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో ప్రతి గ్రామ పంచాయతీకి మహిళా కమ్యూనిటీ హాళ్లు మంజూరైయ్యాయని తెలిపారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో స్థలసేకరణ కూడా చేశామన్నారు. ఒక్కో గ్రామంలో రెండు వీవోల కు వేర్వేరుగా భవనాలు మంజూరు చేశామని చెప్పారు.వెంటనే వీవో సంఘాలు అధికారులతో సమన్వయం చేసుకొని భవనాలను నిర్మితం చేసుకోవాలని ఈ లేఖలో పెద్ది సూచించారు.



## మోడీ హయంలోనే భారత్ ఆత్మగౌరవ బావుటా : ఈటెల

**నవతెలంగాణ-నర్సంపేట**



ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో భారత్ ఆత్మ గౌరవ బావుటా ఎగరవేసిందని మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర నాయకులు ఈటెల రాజేందర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఫంక్షన్ హాల్‌లో మహబూబాబాద్ పార్లమెంట్‌ప్రవాస్ యోజన సమావేశం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈటెలమాట్లాడుతూ 2014కు ముందు సంకీర్ణ ప్రభుత్వాలు కొనసాగుతున్న తరుణంలో మోడీనేతృత్వంలోని ప్రభుత్వం సంపూర్ణమైన మెజార్టీతో అజేయమైన గెలుపును సాధించిందని తెలిపారు. భారతప్రజలకు మరింత విశ్వాసాన్ని చూరగొని ఒంటిరిగా బీజేపీ మెజార్టీ సాధించినా మిత్రపక్షాలతో కలుపుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ప్రధాని మోడీ సుస్థిరత పాలనతో దేశఆర్థిక వ్యవస్థను చక్కపెట్టి ప్రపంచంలో 11వ ఆర్థిక వ్యవస్థలో ఉన్న భారత్‌ను 5వఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దారని తెలిపారు. మచ్చలేని ప్రధానిగా కొనసాగుతూ దేశ ప్రజల ఆత్మగౌరవ బావుటాను ఎగరవేశారన్నారు. ప్రపంచ చిత్రపటంలో భారత దేశానికి ప్రత్యేక స్థానం కల్పించిన ఘనత నరేంద్ర మోడీకే దక్కుతుంద న్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో పాటు వందల హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. చేయి ఊపినంత మాత్రనా హామీలుఅమలు కావని ఎద్దేవజేశారు. తిరుగులేని ముఖ్యమంత్రిగా చెప్పుకొన్న కేసీఆర్ రుణ మాఫీ చేయలేకపోయాడన్నారు. తాను ఆర్థిక శాఖ మంత్రి పదవీ అనుభవంతోనూ చెబుతున్న కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో రుణమాఫీ, ఇతర అధిక ఆర్థిక భారంతో కూడిన హామీలు అమలు సాధ్యం కావన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఈ హామీల అమలులో విఫలం కాకతప్పదన్నారు. దేశ పురోగమణంలో రాష్ట్ర ప్రజలు భాగం పంచుకోవాలని కోరారు.

ఈ సమావేశంలో నాయకులు మార్తినేని ధర్మారావు, గరికపాటి మోహన్ రావు, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, కొండేటి శ్రీధర్, ముస్కు శ్రీనివాస్ రెడ్డి, గంట రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వమే ధర రూ.5లు నిర్ణయించాలి

**నవతెలంగాణ-వరంగల్**

తునికాకు 50 ఆకుల కట్టకు రూ.5లు ధరను ప్రభుత్వమే నిర్ణయించాలని వెంటనే టెండర్లను పి లవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ( ఎంఎల్) న్యూడెమోక్రసీ అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీల నాయకులు మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ అందుబాటులో లేనందున కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీకాంత్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రతి వేసవి సీజన్లో అటవీ ప్రాంతంలో ఉండే గిరిజన గిరిజనేతర ప్రజలు ఉపాధిగా తునికాకును సేకరి స్తారని వాటి వల్ల వచ్చే ఆదా యం తమ జీవనానికి ఉపయోగిం చుకుం టారని వారన్నారు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం వరకు అడవిలో ఆకు సేకరిస్తారని సేకరణ సమయంలో అడవి జంతువులు, పాము లు, తేళ్లు బారినపడి మరణించే ప్రమాదం కూడా ఉందని అన్నారు. తునికాకు కూలీలకు గతంలో రావాల్సిన బోనస్ డబ్బులు రాలేదని అధికారులు కూలీలకు డబ్బు లు చెల్లించకుండా అవినీతికి పాల్పడ్డారని వారు విమర్శించారు. గత బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేస్తారు ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం తూనికాకు టెండర్లను పిలవలేదని వెంటనే పిలిచి కూలీలను ఆదుకో వాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి, ప్రతాపరెడ్డి, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు, బండి కోటేశ్వరరావు, ఐఎఫ్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న అప్పారావు, గంద్రతి హరిబాబు, ఇనుముల కష్ణ, మంద శంకర్, శంకర్ లింగం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానంలో నెగ్గేదెవరు ?




### నాటకీయ పరిణామాల మధ్య అవిశ్వాస తీర్మాన సమావేశం

**నవతెలంగాణ-వర్ధన్నపేట**

వర్ధన్నపేట మున్సిపాలిటీలో నాటకీయ పరిణామాల అవిశ్వాస తీర్మాన సమావేశం జరగనుంది. చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, వైస్‌చైర్మన్ కోమాండ్ల ఎలేంధర్ రెడ్డి లు అధికారులతో కుమ్మక్కై ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ అధికారపక్ష, ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్లు వర్ధన్నపేట మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి వారిని తొలగించి నూతనంగా చైర్పర్సన్ వైస్ చైర్మన్ లను ఎన్నుకోవాలని కోరుతూ గత నెల జనవరి 11న వరంగల్ ఆర్డీవో వాసుచంద్ర, జిల్లా కలెక్టర్ ప్రావిణ్యలకు కౌన్సిలర్లు తీర్మానం పత్రం ఇచ్చిన సంగతి విధితమే. మెజారిటీ కౌన్సిలర్లు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం వినతి పత్రాన్ని పరిగనలోకి తీసుకున్న అధికారులు ఫిబ్రవరి 7 బుధవారం ఉదయం 11 గంటలకు వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానం సమావేశాన్ని ప్రిసైడింగ్ అధికారి వరంగల్ ఆర్డీవో వాసుచంద్ర అధ్యక్షతన నిర్వహిస్తున్నారు.

### అవిశ్వాస తీర్మానంలో నెగ్గేది ఎవరు... ?

అవిశ్వాసం ప్రవేశపెట్టి చైర్పర్సన్ వైస్ చైర్మన్ తొలగించాలని మెజారిటీ కౌన్సిలర్లు ఇచ్చిన తీర్మానాన్ని పరిగణలోకి తీసుకున్న అధికారులు బుధవారం ఏర్పాటు చేసిన అవిశ్వాస తీర్మానం సమావేశంలో పార్టీలు కౌన్సిలర్లు తమ బలాబలాలను ప్రదర్శించుకొని చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ లను ఎన్నుకోవాల్సి ఉంది. మెజారిటీ కౌన్సిలర్లు ఎవరిని చైర్ పర్సన్ వైస్ చైర్మన్‌గా సూచిస్తారు. వారు మాత్రమే చైర్ పర్సన్ వైస్ చైర్మన్ గా అధికారం చేపట్టాల్సి ఉంటుంది. ఒకవేళ కౌన్సిలర్లు 50 శాతం కౌన్సిలర్లు ఒకరిని 50శాతం కౌన్సిలర్లు మరొక్కరిని సూచించినట్లయితే ప్రత్యేక ఓటు హక్కు కలిగిన శాసనసభ్యులు ఎవరినైతే సూచిస్తారో వారు చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌గా ఎన్నిక కాబడతారు.

### ప్రత్యేక క్యాంపులకు తరలిన కౌన్సిలర్‌లు....

గత జనవరి 11న అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి చైర్పర్సన్ వైస్ చైర్మన్ తొలగించి నూతన చైర్పర్సన్, వైస్ చైర్మన్‌లో ఎన్నుకోవాలని వినతి పత్రం ఇచ్చిన 9 మంది కౌన్సిలర్లను చైర్‌పర్సన్ పదవిని ఆశించిన ఒక కౌన్సిలర్ కొంత నగదును ఆశ చూపి నాటకీయ పరిణామాల మధ్య ప్రత్యేక క్యాంపుకు తరలించారు. అవిశ్వాస తీర్మాన సమావేశానికి 28 రోజులు సమయం ఉండడంతో ఐదు రోజులు గడిచాక ప్రత్యేక క్యాంపు ఖర్చుతో కూడిన భారాన్ని కష్టమని భావించిన సదర్ కౌన్సిలర్ క్యాంపు ఎత్తేసి వర్ధన్నపేటకు చేరుకున్నట్లు ప్రజలు పట్టణ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇదే అదునుగా భావించిన బీఆర్ఎస్ నాయకులు, ప్రస్తుత చైర్ పర్సన్ తమకు అందుబాటులో ఉన్న కౌన్సిలర్లతో గత ఐదు రోజుల క్రితం ప్రత్యేక క్యాంపుకు తరలి వెళ్లినట్లు సమాచారం.

ప్రస్తుతం ఎంతమంది కౌన్సిలర్లు ప్రత్యేక క్యాంపులో ఉన్నారో, ఎంతమంది కౌన్సిలర్లు అందుబాటులో ఉన్నారో తెలియని అయోమయం నెలకొంది. రేపటి అవిశ్వాస తీర్మాన సమావేశానికి అందరూ కౌన్సిలర్లు హాజరవుతారా లేదా అవిశ్వాసం నెగ్గుతుందా ? వీగిపోతుందా ? అనే విషయంపై వర్ధన్నపేట మున్సిపాలిటీ ప్రజలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.

## జంతు సంరక్షణ పట్ల అవగాహన అవసరం : జీడబ్ల్యుఎంసీ మేయర్

**నవతెలంగాణ-వరంగల్**




జంతు సంరక్షణ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం అని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయ పడ్డారు. ప్రజా చైతన్యం కోసం జీడబ్ల్యుఎంసీ ఆధ్వర్యం లో మంగళవారం ఓ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన వీధి,పెంపుడు కుక్కలపై అవగాహన కార్యక్రమంలో కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా, రాధికాగుప్తాలతో కలిసి నగర మేయర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న కుక్కల దాడులను నియంత్రించడానికి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, జంతుసంరక్షణ చట్ట ప్రకారం ప్రజలకు అవగాహన కల్పిస్తూ జంతు ప్రేమికులుగా కుక్కల దాడులను నియంత్రించడానికి దృశ్యరూప ప్రదర్శన ఇవ్వడం జరిగిందన్నారు. బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్ లలో నీటి తొట్టె లను ఏర్పాటు చేయడం కార్పొరేటర్లు, అధి కారులు, ఆర్పీలు విద్యా శాఖకు చెందిన అధికా రుల లతో కలిసి అవగాహన కార్యక్రమాలు ఏర్పా టు చేయడం తో పాటు కార్పొరేషన్ తరపునుండి ప్రత్యేక అప్లికేషన్ ను తయారు చేయడం జరిగిందని,ఆప్ ద్వారా రూ.100 చెల్లించి రిజిస్ట్రేషన్ సౌకర్యం పొందడం, నగరం లో గల ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటికి కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసి కుక్కలను సంరక్షించడం కోసం ప్రత్యేకం గా కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఏ కార్యక్రమం ఐనా ప్రజల భాగస్వామ్యం ఉంటేనే విజయవంతం అవుతాయని అందుకే ప్రజలం దరూ ఇందులో భాగస్వాములు కావాలని, అవగా హన కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసి జంతువుల పట్ల ప్రేమ భావం పెంపొందించి వారు ఉండే ఆవాసాల్లో కుక్కలకు ఆహారం అందిం చడం, నీటి తొట్టెల ఏర్పాటు చేసేలా చూస్తామని, తద్వారా కుక్కల దాడుల నుండి ప్రజలను రక్షించవచ్చని, డివిజన్ ల వారిగా కుక్కలకు వాక్సినేషన్ ప్రోగ్రాం లను ఏర్పాటు చేయడం తో పాటు కుక్కల లో చర్మ వ్యాధులను అరికట్టడానికి డి వార్మింగ్ చేయడం వంటి కార్యక్రమాలను ప్రణాళిక బద్ధం గా ఒక ఆక్షన్ ప్లాన్ తయారు చేసి కార్పొరేటర్ల భాగ స్వామ్యం తో ఇట్టి ప్రోగ్రామ్స్ లో ప్రజలను పాల్గొ నేలా ప్రోత్సహించి ముందుకు తీసుకెళతామని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు.

కార్పొరేషన్ తరపున ప్రతి సంవత్సరం స్టెరిలైజేషన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని,వేసవి కాలాన్ని దష్టి లో ఉంచు కొని, కుక్కలకు ఏవిధంగా ఆహారం,నీటి ని అందిం చాలని మెప్మా విభాగానికి చెందిన ఆర్ పి లు,టి ఎల్ ఎఫ్ ల సహకారం తీసుకోవడం, వారికి అవగా హన కలిగించడం, క్షేత్రస్థాయిలో కుక్కల పైన అవ గాహన ఉన్న శానిటేషన్ సిబ్బందిని ఇందులో భాగస్వామ్య చేయడం వినూత్నంగా పెట్ లైసెన్స్ ను తొలి సారి ప్రారంభించడం జరిగిందని,పెట్ డాగ్స్ కు రూ .100 చెల్లించి లైసెన్స్ పొందాలని, అనివార్య కారణాల వల్ల కుక్క లపై ఫిర్యాదు అందితే లైసెన్స్ ను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని, లైసెన్స్ లేని కుక్క లను తీసుకు వెళ్లడం జరుగుతుందని, వీధి కుక్కలను దతత తీసుకోవడం కోసం కొత్తగా ఆప్ ను ప్రారంభించు కోవడం జరిగిందని,రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా కుక్క సంతానోత్పత్తి చేసినపుడు కుక్క పిల్లలను సైట్ లో అందుబాటులో ఉండే క్రమం లో వాటిని దతత తీసుకోవచ్చుననీ, కొత్తగా బల్దియా నుండి డాగ్ కార్పస్ ఫండ్ ను ప్రారంభించడం జరి గిందని కమీషనర్ తెలిపారు. అనంతరం కుక్కల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన వాల్ పోస్టర్ ను మేయర్ కమీషనర్ లు సంయుక్తంగా ఆవిష్కరించారు.ఈ సందర్భం బల్దియా రూపొందించిన డాగ్ లైసెన్సింగ్, పెట్ రిజిస్ట్రేషన్, పెట్ అడాప్షన్ అప్లికేషన్ (ఆప్)ను మేయర్,కమీ షనర్ లు బటన్ నొక్కి ప్రారంభించారు.

ఈ కార్యక్ర మంలో హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ కార్పొరే టర్ లు గుండేటి నరేందర్ కుమార్ సురేష్ జోషి, బస్వరాజు కుమార స్వామి, దిడ్డి కుమార స్వామి, పోశాల పద్మ, చింతాకుల అనిల్ కుమార్, మరు పల్ల రవి, సిద్దం రాజు,ఓని స్వర్ణలత, సామిషెట్టి ప్రవీణ్,ఆకుల మనోహర్ తో పాటు అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్,జిల్లా విద్యాశాఖ అధి కారి అబ్దుల్ హై, జిల్లా,పశుసంవర్ధక శాఖ అధికారి బాలకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## 9న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా



**నవతెలంగాణ-సుబేదారి**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు అపోలో కంపెనీ లో ఉద్యోగాలను కల్పించుటకు ఈ నెల9న ములుగురోడ్ ప్రభుత్వ ఐటిఐ జిల్లా ఉపాధికల్పన కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు డీఈవో ఎం. మల్లయ్య తెలిపారు. అపోలో ఫార్మసీ, ఫార్మసిస్ట్, ట్రైనీ, అసోసియేట్ ప్రొడక్ట్ అడ్వైస్ లకు దాదాపు90 ఉద్యోగాల జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. డి ఫార్మ్, బీఫార్మ్, ఎంఫార్మ్, ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ, బిబిఎం, న్యూట్రిషన్ గుడ్ కమ్యూనికేషన్ స్కిల్స్ కల్గిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. అభ్యర్థుల వయోపరిమితి 18 నుండి 35 ఏళ్లఉండాలి. ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్‌లో పనిచేయాల్సి ఉంటుందని మంచి వేతనం ఉంటుందని తెలి పారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు తమ విద్యార్హత సర్టిఫికెట్ జిరాక్స్ కాపిలతో ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్ నందు ఉన్న జిల్లా ఉపాధి కల్పనా కార్యాల యానికి వరంగల్ నందు ఉదయం 11గంటలకు 9న జరుగు జాబ్ మేళాకు హాజరు కావలసినదిగా కోరారు. మరిన్ని వివరము లకు 9848895937, 8247656356 లలో సంప్రదించాలన్నారు.

## ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి



**నవతెలంగాణ-కాజీపేట**

కాజీపేట మండలం 45వ డివిజన్ పరిధిలోని అయోధ్య పురం గ్రామ శివారులో ఏర్పాటు చేయనున్న రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ వద్ద గ్రామానికి సంబంధించిన ఎనిమిది మంది రైతులు మంగళవారం నిరసన చేపట్టారు, వారు తెలిపిన వివరాల మేరకు రైల్వే పరిశ్రమ ఏర్పాటు కొరకు ఎనిమిది మంది రైతులకు సంబంధించిన భూమిని కోల్పోవడం జరిగిందని, అట్టి భూమికి సంబంధించిన నష్టపరిహారం ఇస్తామని నేటికి అందించడం లేదన్నారు. గత రెండు సంవత్సరాల నుండి ఆర్డీవో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ స్పందించడం లేదని తెలిపారు. తమకు నష్టపరిహారం చెల్లించే వరకు పరిశ్రమ నిర్మాణం ఆపాలని స్థానిక శాసనసభ్యులు, కలెక్టర్, ఆర్డీవోలకు నిరసన ద్వారా విన్నవించుకోవడం జరుగుతుందన్నారు, నష్టపరిహారం అందించకపోతే నిరాహార దీక్ష చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్
- ఖాళీ బిందెలతో మండల పరిషత్ ముందు ధర్నా




**నవతెలంగాణ-శాయంపేట**

దళిత కాలనీలో గత 15 రోజుల నుండి కుళాయిల ద్వారా తాగు నీరు రావడంలేదని దీంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఖాళీ బిందెలతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలోని దళిత కాలనీలో గత 15రోజుల నుండి నల్లాల ద్వారా త్రాగునీరు రాక గ్రామస్తులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి, ఎంపీడీవో కార్యాలయంలో విన్నవించుకున్న పట్టించుకోవడం లేదన్నారు. మండల కేంద్రానికి ఇన్చార్జి ఎంపీడీవోను కేటాయించారనీ, ఇంచార్జి ఎంపీడీవో మండల ప్రజలకి అందుబాటులో ఉండడం లేదన్నారు. సమస్యలపై ఫోన్ చేస్తే స్పందించడం లేదన్నారు. పెద్దకొడపాక గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం లేదని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కార్యదర్శిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా గ్రామంలో నెలకొన్న సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. లేనియెడల హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు గ్రామస్తులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని శ్రీకాంత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బొచ్చు కళ్యాణ్, ఇస్మాయిల్, బొచ్చు ఈశ్వర్, గణేష్, రాజ్ కుమార్, శశాంక్, నవీన్ రాజ్, సందీప్ పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని బాధితుల ధర్నా

- సీఐ జోక్యంతో సద్దుమణిగిన వివాదం

**నవతెలంగాణ-శాయంపేట**



మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన పోతుగంటి వంశీ, ఎల్లూరి పవన్‌లు పెయింటింగ్ పనికి వెళ్లి తిరిగి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా జనవరి 12న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మరణించారు. మృతదేహాలతో కుటుంబ సభ్యులు పెయింటింగ్ కాంట్రాక్టర్ ఇంటి ముందు ధర్నా చేపట్టడంతో స్థానిక పోలీసులు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదం జరిగి 25 రోజులు గడుస్తున్న తమకు ఏలాంటి న్యాయం జరగలేదని మండిపడుతూ మంగళవారం యువకుల తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ ముందు మెయిన్ రోడ్డుపై కూర్చుని ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న శాయంపేట సర్కిల్ సీఐ మల్లేష్, ఎస్సై దేవేందర్‌లు బాధితులను స్టేషన్ లోకి పిలిపించుకొని వారితో మాట్లాడారు. చివరకు పెద్ద మనుషుల సమక్షంలో చర్చలు జరగగా బాధితులకు న్యాయం చేకూరడంతో వారు శాంతించి వెళ్లిపోయారు.

## వివరాలు నమోదు చేయించుకోవాలి

- ఎన్‌పీడీసీఎల్ డీఈ సౌమ్య నాయక్



**నవతెలంగాణ-శాయంపేట**

కేటగిరి -1 విద్యుత్ వినియోగదారులు గృహ జ్యోతి పథకం కింద విద్యుత్ సిబ్బందికి ఆహార భద్రత కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్ అందించి పూర్తి వివరాలను నమోదు చేయించుకోవాలని ఎన్పీడీసీఎల్ డిఇ సౌమ్యా నాయక్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరుగుతున్న వివరాల నమోదు కార్యక్రమాన్ని డి ఈ సౌమ్యా నాయక్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో గృహజ్యోతి పథకంలో దరఖాస్తు చేసుకున్న విద్యుత్ వినియోగదారుల వివరాలు ఆన్లైన్లో కంప్యూటర్ ఆపరేటర్లు నమోదు చేసినట్లు తెలిపారు. బిల్లింగ్ మిషన్ లో వివరాలు రానివారి ఆధార్ కార్డు, ఆహార భద్రత కార్డు, మొబైల్ నెంబర్లను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 24 గ్రామాలలో క్యాటగిరి -1 లో 8,000 విద్యుత్ సర్వీసులు ఉండగా, ఈనెల 13 వరకు అన్ని వివరాల నమోదు పూర్తి చేయాలని డి ఈ సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఏడిఈ దేవేందర్ నాయక్, ఏఈ రాజ్ కుమార్, జేఎల్ఎం విష్ణు, సిబ్బంది అరుణ్ కుమార్, చిరంజీవి పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పాయింట్ల ఏర్పాటు : సీఐ

**నవతెలంగాణ-ఆత్మకూర్**



ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ఈనెల 21 నుండి ప్రారంభం కాబోతోంది. ఈ నేపథ్యంలో ఆరేపల్లి నుండి మహమ్మద్‌గౌస్ పల్లి ఆత్మకూరు లిమిట్స్ వరకు 163 జాతీయ రహదారిలో భక్తులకు మెరుగైన ప్రయాణం కోసం ఆత్మకూరు సిఐ రవిరాజు తన సిబ్బందితో ముమ్మర పటిష్ట చర్యలు చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం వివిధ ట్రాఫిక్ పాయింట్ల ను, ఓఆర్ఆర్, డిస్నీ ల్యాండ్ స్కూల్, ఎస్ఎస్ఆర్ గుడెప్పాడ్ క్రాస్ రోడ్, నీరుకుళ్ల క్రాస్ రోడ్, కటాక్షపూర్ వద్దా ట్రాఫిక్ పాయింట్ల ను ఏర్పాటు, అదేవిధంగా ర్యాపులు, ముండ్ల పొదలను, జంగిల్ కటింగ్‌లను శుభ్రం చేయడం జరిగిందన్నారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న బావులను మూసివేశారు.

రోడ్ల ఇరువైపులా రేడియం స్టిక్కర్లు అతికించామని తెలిపారు, కటాక్షపూర్‌లో లెవెల్ వంతెన పై ప్రయాణానికి అనుకూలంగా రోడ్డు మరమ్మత్తులు చేపట్టామన్నారు. మేడారం కు వెళ్లి వచ్చే భక్తులు తమ వాహనాలను తక్కువ వేగంతో ప్రయాణించి ఇతర ప్రయాణికులకు ఆటంకం కలగకుండా చూడాలని పేర్కొన్నారు.

# పని చేయని కార్మికులపై వేటు తప్పదు : జీడబ్ల్యూఎంసీ కమిషనర్



**నవతెలంగాణ-హసన్‌పర్తి**

కార్పోరేషన్ పరిధి ఆయా డివిజన్‌లలో పనిచేయని కార్మికులపై వేటు తప్పదని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్‌భాషా హెచ్చరించారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని 55, 56, 66వ డివిజన్‌ల లోని పలు గ్రామాలను కమిషనర్ రిజ్వాన్‌భాషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారుల పనితీరును స్వయంగా ఆయనే అడిగి తెలుసుకున్నారు. 66వ డివిజన్ పరిధి హసన్‌పర్తి యాదవనగర్‌లో తాగునీటి సమస్యపై కమిషనర్ వాటర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యామ్నయాలను అన్వేషించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబందిత అధికారులు తాగునీటి సమస్యపై వాటర్‌మెన్‌ను అడగగా మసీదు స్కూల్ వద్ద ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకుతో పాటు పాత మార్కెట్ వద్ద ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకు ద్వారా ఏకకాలంలో ఒకేసారి నింపి పరిధికి మించి ఉన్న కనెక్షన్‌లకు తాగునీటి సరఫరా చేయడం వల్ల సమస్య ఉత్పన్నమవుతుందని వివరించారు. దీంతో కమిషనర్ కలుగజేసుకొని సంబందిత ఉన్నతాధికారులు తక్షణమే సమస్య పరిష్కారం కోసం సత్వరమే చర్యలు తీసుకొని తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం 66వ డివిజన్‌లోని జవాన్‌ల వద్ద ఉన్న కార్మికుల హాజరు పట్టికను పరిశీలించారు. కార్మికుడు బోడ కుమార్ డిసెంబర్ నెలలో 8 రోజులు, జనవరి నెలలో 4 రోజులు వరసుగా గైర్హాజరైనట్లు గుర్తించి సీరియస్ అయ్యారు. కార్మికుడి గైర్హాజరుకు గల కారణాలను చెప్పాలని జవాన్ భిక్షపతిని మందలించడంతో కార్మికుడు బోడ కుమార్ మద్యం సేవించి సక్రమంగా పనిచేయడం లేదని సమాధానం చెప్పడంతో అతన్ని వెంటనె విధుల నుంచి తొలగించాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి కార్మికుల వల్ల డివిజన్‌లోని పారిశుధ్య సమస్యలు పేరుకుపోయి ప్రజలు రోగాల బారిన పడే పరిస్థితులకు దారితీస్తాయని ఎట్టి పరిస్థితులలో విధులకు డుమ్మాకొట్టే కార్మికులపై వేటు వేస్తేనే ఇలాంటివి పునరావృతం కాకుండా ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా కమిషనర్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ గ్రేటర్ కార్పోరేషన్ పరిధిలో పనిచేస్తున్న అధికారులు నిరంతరం ప్రజాసమస్యలపై దృష్టి సారించి తగినరీతిలో స్పందించి సత్వరమే నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే ఏ ఒక్కరిని కూడా ఉపేక్షించేదిలేదని, ప్రభుత్వ విధుల్లో అందరు సమానమేనని పైరవీలతో విధులకు డుమ్మాకొట్టి తమాషాలు చేస్తే ఎంతటివారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంట డివిజన్ ఏఈ దొడ్డపాటి హరికుమార్, శానీటరి ఇన్‌స్పెక్టర్ భాషానాయక్‌తో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులున్నారు.

## ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెలో భాగస్వాములు కావాలి

**నవతెలంగాణ-హన్మకొండ**

ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆర్టీసీ కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆర్టీసీ యూనియన్ ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వరంగల్ రీజియన్ అధ్యక్షుడు సిహెచ్.రామచందర్, ట్రెజరర్ ఎన్.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం వరంగల్-1డిపోలో ఆర్టిసి అభివృద్ధి-ప్రజల ప్రయోజనాలు-కార్మికుల సంక్షేమంపై సదస్సు నిర్వహించారు. ఆర్టీసీ పరిరక్షణ కోసం తీసుకువచ్చిన బుక్‌లెట్స్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు రీజియన్ అధ్యక్షుడు సిహెచ్.రామచందర్, ట్రెజరర్ యన్.శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం రామచందర్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం వల్ల జరిగే నష్టాలు కార్మికులు పడే బాధల గురించి వివరించారు. ఎన్నోఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఆర్టీసీ కార్మికులకు రావలసిన బాండు, పిఆర్సి పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి బియు చారి, డిపో ట్రెజరర్ సంపత్, కెఆర్ పాషా, డిపో కార్మికులు పాల్గొన్నారు.



**కాశిబుగ్గ** : ఈనెల 16న జరుగుతున్న దేశవ్యాప్త కార్మిక సమ్మెకు సహకరించాలని ఏఐటియుసి నాయకులు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి సంగయ్యను కోరారు. ఈమేరకు మంగళవారం మార్కెట్ కార్యదర్శి సంగయ్యను కలిసి సమ్మె నోటీసు అందించారు.

ఈసందర్భంగా ఏఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు జగదీశ్వర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న అఖిలభారత కార్మిక సంఘాల పిలుపుమేరకు జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

కార్యక్రమంలో ఏఐసిటియు నాయకులు నర్ర ప్రతాప్, వలివెల రవి, అయిత నగేష్, సిద్ధం రవి, యాకుబ్ పాషా పాల్గొన్నారు.

## కుల గణన తరువాతే ఎన్నికలకు వెళ్లాలి

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**నవతెలంగాణ-నయీంనగర్**

అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు కుల గణన చేపట్టిన అనంతరమే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మంగళవారం భారత జాగృతి యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం శ్యామల గార్డెన్‌లో నిర్వహించగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణకు సంబంధించిన బిసిల హక్కులపై పోరాటం చేయడానికి యునైటెడ్ పూలే ఫ్రెంట్ ఏర్పడిందన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే బతుకమ్మ పండుగకు రాష్ట్ర పండుగగా గుర్తింపుని సాధించుకున్నామని, యువతకు ఉద్యోగాలను కల్పించేందుకు, మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం కృషి చేశామన్నారు. ఇప్పుడున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేస్తాం, ఆరు నెలలో రిపోర్ట్ ఇస్తాం 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని ఇప్పటికీ రెండు నెలలు అవుతున్న ఎలాంటి కార్యరూపం దాల్చలేదని, కుల గణన చేసిన తర్వాతనే లోకల్ బాడీ ఎలక్షన్స్ నిర్వహించాలని , ఇప్పుడు ప్రవేశపెట్టే బడ్జెట్లో 20వేల కోట్లు బిసి ల అభ్యున్నతి కోసం కేటాయించాలని, జనగాంజిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా మార్చాలని, అసెంబ్లీలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కులసంఘాల నాయకులు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వి ప్రకాష్, ఎమ్మెల్సీ సారయ్య, సుందరావ్ యాదవ్ ,నాగరాజు,యునైటెడ్ పూలే ఫ్రెండ్ కన్వీనర్ గట్టు రామచందర్ కోకన్వీనర్లు శివ, శ్రీనివాస్, రాజారాం యాదవ్, మహేందర్, గీతాగౌడ్ యుపిఎఫ్ నాయకులు తెలంగాణ జాగృతి నాయకులు ,టిఆర్ఎస్ నాయకులు ప్రజా సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ
- పరకాల ఏసీపీ కిషోర్ కుమార్

**నవతెలంగాణ-శాయంపేట**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరకాల ఏసిపి కిషోర్ కుమార్ అన్నారు. శాయంపేట పోలీస్ స్టేషన్ను వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఏసీపీ కిషోర్ కుమార్ సందర్శించి పోలీస్ స్టేషన్ ను, పరిసరాలను పరిశీలించారు. పోలీస్, సిబ్బంది పనితీరును పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, బ్యాంక్ అధికారులమని చెప్పి అమ్మాయిలతో మాట్లాడిస్తూ ఓటిపి వివరాలు తెలుసుకొని బ్యాంకు ఖాతాదారుల ఖాతాలో డబ్బులు మాయం చేస్తున్నారని అన్నారు. విజ్ఞానవంతులే కాకుండా, చదువురాని వారు కూడా మోసపోతున్నారని అన్నారు. ఎవ్వరికి ఓటీపీ వివరాలను చెప్పవద్దని సూచించారు. మద్యం మత్తులోనే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, గత నెలలో పత్తిపాక గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు మద్యం సేవించి త్రిబుల్ రైడ్ చేస్తూ చెట్టు కు ఢీకొని ఇద్దరు అక్కడికక్కడే మరణించినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలను నడిపి తల్లిదండ్రులకు శోకం మిగిల్చవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ పై సీరియస్ గా పనిచేస్తున్నామని, ప్రజల రక్షణ కోసమే మా విధి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అతిపెద్ద గిరిజన మేడారం జాతర ఈనెల 21నుండి 24 వరకు కొనసాగుతుందని, వాహనదారులు అతివేగంతో వెళ్ళవద్దని, హెల్మెట్ ధరించాలని, కారులో సీటు బెల్ట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ జరుగుతుందని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని అన్నారు. ఇటీవల పశువుల దొంగతనాన్ని పరకాలలో సీసీ పుటేజీల ద్వారా దొంగతనం చేదించినట్లు తెలిపారు. డయల్ 100 సేవలను సద్వినియోగం చేసుకోవాలని, కాల్ చేసిన 5 నుండి 10 నిమిషాల్లో ముందు ఉంటామని తెలిపారు. డ్రగ్స్, గంజాయి పై ఉక్కు పాదం మోపుతున్నామని, యువకులు మత్తుకు అలవాటు పడి తమ జీవితాన్ని సర్వనాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. నాటుసారా నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. యువకులు మద్యానికి బానిసై మరణించడంతో 35 ఏళ్లలోపు మహిళలు వితంతువులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రంపాడు మినీ జాతరలో దొంగతనాల నియంత్రణకు 100 సీసీ కెమెరాలు, 100 భారీకేడ్లు ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



పార్కింగ్ ప్లేస్, తాగునీరు, వైద్య సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. పాత నేరస్తులను గుర్తించి జాతరలో నేరాలు జరగకుండా నియంత్రిస్తామన్నారు. ఆయన వెంట శాయంపేట సర్కిల్ సిఐ మల్లేష్, ఎస్సై దేవేందర్ పాల్గొన్నారు.

## బాల్క సుమన్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**నవతెలంగాణ-కమలాపూర్**

సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్‌ను వెంటనే అరెస్టు చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ముఖ్యమంత్రిని అసభ్యంగా దూషించిన బాల్క సుమన్ వెంటనే అరెస్టు చేయా లని స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ సంజీవ్‌కు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేసి నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం యూత్ ప్రధాన కార్యదర్శి పోడేటి బిక్షపతి మాట్లాడుతూ బాల్క సుమన్ సీఎంపై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ సుమన్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సీఎంకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, జనగాని శివకష్ణ గౌడ్, సర్వర్, కొండపాక రాజు, యుగంధర్, కొలుగూరి కుమార్, శనిగరపు రవిందర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

**భీమదేవరపల్లి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకుగాను బాల్క సుమన్ పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన కాదాసు రాజేష్ ముల్కనూర్ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేశారు.

## మండల పరిషత్‌ను సందర్శించిన అధికారులు

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిష త్ కార్యాలయాన్ని మంగళవారం 16 మంది సెంట్రల్ సెక్రటేరియట్ సెక్షన్ ఆఫీసర్స్( గ్రూప్ డి అధికారులు) స్టడీ ప్రోగ్రాంలో భాగంగా సందర్శించారు. ఈ సందర్శన లో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది విభాగాలు, విధుల గురించి తెలుసుకున్నారు. వివిధ శాఖల అధికారులతో మాట్లాడి వారి ద్వారా అమలవుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకు న్నారు. తర్వాత మండలం లో అమలవుతున్న రాష్ట్ర ప్రభుత్వ సంక్షే మ పథకాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు మరియు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, అవి అమలు అవుతున్న తీరును పరిశీలిం చారు. ఉపాధి హామీ విభాగం,పంచాయతీ విభాగం, ఐకెపి విభా గం, కేజీబీవీ స్కూల్, రూర్బన్ పథకంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్,కన్వెన్షన్ హాల్, హెల్త్ సబ్ సెంటర్స్, కూరగాయల పందిళ్లు, పల్లె ప్రకతి వనం,నర్సరీ మొదలగు పనులను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో గ్రూపు డి అధికారులు బప్పా దే, సౌమిత్ర బిశ్వాస్,అశ్విన్ వర్మనికుల్ తో పాటు సెక్షన్ అధికారులు మరియు వారి వెంట జడ్పీ సీఈఓ గూడూరి రాంరెడ్డి, డిఆర్‌డిఓ సంపత్ రావు, అడిషనల్ డిఆర్‌డిఓ వసుమతి, ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్, ఎంపిఓ పాక శ్రీనివాస్, ఏపీవో సుశీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సంక్షేమంపైనే విద్యారంగ భవిష్యత్

**నవతెలంగాణ-హన్మకొండ**



గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని... నూతన ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిం చాల్సిన అవ సరం ఎంతైనా ఉందని, తె లంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫె డరేషన్ రాష్ట్ర కార్యదర్శి క డారి భోగేశ్వర్ విజ్ఞప్తి చేశారు. బుధవారం హనుమకొండలోని టీపిటిఎఫ్ కా ర్యాలయంలో ఉపాధ్యాయులను రెండవ విద్యా వైజ్ఞానిక మహా సభలకు ఆ హ్వానము పలికి మాట్లాడుతూ తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో ఫిబ్రవరి 11, 12న ఖ మ్మంలో జరగబోయే రాష్ట్ర ద్వితీ య వైద్య వైజ్ఞానిక మహా సభల కు హాజరై విజయవంతం చే యాలని పిలుపునిచ్చారు. ఉమ్మ డి రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ సమస్యలకు మరిన్ని సమస్యలు తోడయ్యాయని ఆయన అన్నారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడం అంటే అదేదో ఉపాధ్యాయుల వ్యక్తిగత లాభం కోసం చేసినట్టు గత పాలకులు భావించారని,అది కాదని ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు విద్యారంగ భవిష్యత్ ముడిపడి ఉంటుందని, వాస్తవ కోణాన్ని విస్మరించారని అన్నారు. ఉపాధ్యాయుల సంకల్ప భలం ద్వారానే ఒక మంచి సమాజం నిర్మాణం అవుతుందని బాలలు తమ వ్యక్తిత్వ నిర్మాణ దశ లో ఉపాధ్యాయుల కీలకమైన పాత్ర పోషిస్తారు కావున జాతి నిర్మాణం లో దేశ భవిష్యత్ నిర్మాణానికి సామాజిక అబివద్ధికి విద్యా దోహద పడుతుంది అని అన్నారు ఈ కార్యక్రమము లో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీ,వెంకటేశ్వర్లు,పూజారిమనోజ్ ,ఉమ్మడి జిల్లా పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ పాఠశాల ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం



నవతెలంగాణ-లింగాలఘనపురం

బాల్క సుమన్ ధోరణికి నిరసిస్తూ మంగళవారం మండలంలోని నెల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ బత్తిని అశోక్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జనగామ-సూర్యాపేట జాతీయ రహదారిపై మాజీ ఎమ్మెల్యే సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోహెడ రామలింగం, దామెర నాగరాజు, మారబోయిన ఉప్పలయ్య, గడ్డం యాదగిరి, కడకంచి గట్టయ్య, దీకొండ రాజు, కొయ్యడ సుమన్, బొజ్జం లక్ష్మణ్, ఎనగందుల భాస్కర్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు నర్సింగా రమేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బండ్రు శ్రీకాంత్, కొండ్ర యోనా, గజ్జల చంద్రయ్య ఇస్తాపురం కిష్టయ్య శివరాత్రి ఎల్లయ్య, మాచర్ల మహేందర్, ధమెర నవీన్, నర్సింగ కిరణ్, బండు నరేష్ కుడికాల సాయికృష్ణ దామరా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విజయసాయి రెడ్డిపై కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజాస్వామ్యయుతంగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ తెలంగాణ ప్రభుత్వం కూలిపోతుందన్న వ్యాఖ్యలు చేసిన విజయసాయిరెడ్డి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు డీసీపీ సీతారాంకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, పట్టణాధ్యక్షులు బుచ్చిరెడ్డి, లీగల్ సెల్ సెక్రెటరీ సిద్ధిరాములు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర కృష్ణ స్వామి, పట్టణాధ్యక్షురాలు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్, మహిళా మండలాధ్యక్షురాలు కాముని జయ, బొట్ల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎంలను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పర్యవేక్షణలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న గోడౌన్‌లో ఈవీఎం యంత్రాల ఫస్టు లెవెల్ చెకింగ్‌ను మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14 వరకు తనిఖీలు చేస్తున్నామన్నారు. ఎఫ్ఎల్‌సి ప్రక్రియను సీసీ కెమెరాలు రికార్డు చేస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రక్రియను లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా చూసేలా ఏర్పాటు చేశామన్నారు. ఈవీఎంల గోదాంల వద్ద ఎఫ్ఎల్సీ నిర్వహణ ఏర్పాట్లు, బందోబస్తు, వెబ్ కాస్టింగ్ కలెక్టర్ పరిశీలించారు. ఈవియం గోడౌన్ ప్రాంగణంలోకి రాకపోకలను నియంత్రించేలా పటిష్టమైన భద్రతా ఏర్పాటు చేశామన్నారు. పూర్తిగా తనిఖీ చేసిన తర్వాత మాత్రమే గుర్తింపు కార్డు ఉన్నవారిని ప్రాంగణంలోకి అనుమతిస్తారని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ఫస్ట్ లెవెల్ చెకింగ్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవీందరు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నిర్మూలనపై అవగాహన

- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



నులిపురుగుల నిర్మూలనపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. ఈనెల 12న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం, 19న మాప్ అప్ డే సందర్భంగా మంగళవారం తన కార్యాలయంలో అదన కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి కలెక్టర్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు నులి పురుగుల నివారణ కోసం ఆ రోజు మాత్రలు వేస్తారన్నారు. అంగన్వాడి కేంద్రాలలో, పాఠశాలల్లో, కళాశాలలో పిల్లలకు ఇస్తారని చెప్పారు. 1 నుండి 2 సంవత్సరాల చిన్నారులకు కరిగించిన సగం మాత్ర, 2 నుండి 3 సంవత్సరాల చిన్నారులకు ఒక మాత్ర కరిగించి, అదేవిధంగా 3 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఒక మాత్ర నమిలి మింగడం ద్వారా వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీదేవి, డిప్యూటీ డిఎంహెచ్వో భాస్కర్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, డాక్టర్ సుగుణాకర్ రాజు, డాక్టర్ కర్ణాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు


- సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నాచూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ సీఐపై వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి మాచర్లసారయ్య డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్మారకభవనంలో సీపీఎం కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నా ఆబ్కారీ శాఖ మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో వాడకో బెల్టు షాపు అవతారం ఎత్తిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వైన్స్‌షాపుల ద్వారా బెల్ట్ షాపులకి అధిక మద్యం విక్రయించి, సామాన్య ప్రజల ధనం కొల్లగొడుతున్నారని గ్రామాల్లో బెల్ట్‌షాపులను అరికట్టకుంటే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, మూస్కు ఇంద్రారెడ్డి, పనికిర రాజు, ఒగ్గుల లక్ష్మణ్, ఒగ్గుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్స్‌కు 267 మంది హాజరు


నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలకు మంగళవారం జనరల్ విభాగంలో 277 మంది విద్యార్థులకు గాను 268 మంది విద్యార్థులు హాజరయ్యారని, 9 మంది విద్యార్థులు గైరాజరయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి బైరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకేషనల్ విభాగంలో 242 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 31 మంది గైరాజరై 211 మంది పరీక్షలు రాసినట్లు ఆయన పేర్కొన్నారు. మధ్యాహ్నం జనరల్ విభాగంలో 136 మంది విద్యార్థులకు గాను ఒకే ఒక విద్యార్థి గైరాజర్ కాగా 135 మంది పరీక్షలకు హాజరైనట్లు, ఒకేషనల్ విభాగంలో 201 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 13 మంది గైర్హాజరయ్యారని, 108 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు తెలిపారు. డీఈసీ సభ్యులు ఆంజనేయరాజు బచ్చన్నపేటలోని మోడల్ జూనియర్ కళాశాలను, రెసిడెన్షియల్ జనగామ జూనియర్ కళాశాలలో సందర్శించినట్లు ఆయన పేర్కొన్నారు.

## కృష్ణయ్యను కలిసిన బీసీ సంఘం నాయకులు

నవతెలంగాణ-లింగాలఘనపురం



బీసీ భవన్‌లో రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యను మంగళవారం బీసీ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఫీజుల నియంత్రణ గురించి ఒక చట్టం తెచ్చే విధంగా సీఎం రేవంత్ రెడ్డితో చర్చించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించే విధంగా చూడాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు చిర్ర వీరస్వామి, నాయకులు సందెన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు బాసటగా భరోసా కేంద్రం

- కలెక్టర్ శివలింగయ్య, సీపీ అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ-జనగామ



లైంగిక దాడులకు గురైన మహిళలు, బాలబాలికలకు భరోసా కేంద్రం ఆసరాగా నిలుస్తుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలో ఉమేన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన భరోసా కేంద్రాన్ని రాష్ట్ర పోలీస్ డిజీపీ రవి గుప్తా వర్చువల్ ద్వారా ప్రారంభించారు. అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జనగామ జిల్లా కలెక్టర్ శివ లింగయ్య, డిసిపీ సీతారాంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ భరోసా కేంద్రం పనితీరును తెలియజేస్తూ లైంగిక దాడులకు గురైన బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందన్నారు. అవసరం నుకుంటే బాధితులకు భరోసా కేంద్రంలో ఆశ్రయం కల్పించబడటంతో పాటు బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కేంద్రంలో లీగల్, మెడికల్ సిబ్బందితో పాటు ఇతర సహాయ సిబ్బందికి సంబంధించి పూర్తిగా మహిళలు విధులు నిర్వహిస్తారన్నారు. ముఖ్యంగా బాధితులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లనవసరం లేకుండా బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించబడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, జనార్ధన్ రెడ్డి, కృష్ణ, వెస్ట్ జోన్ ఇన్స్ స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, భరోసా కేంద్రం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 16న దేశవ్యాప్త సమ్మెకు సిద్ధం కావాలి

- మండల కేంద్రంలో మోటర్ బైక్ ర్యాలీ
- రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్



ఈనెల 16న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో దేశవ్యాప్త జయప్రదం చేయాలని కోరుతూ గాంధీ సెంటర్ నుండి పలు వీధిలో గుండా బైక్ రాలీని నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే రక్షణ విద్యుత్‌తో పాటు పలు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయాలని చూస్తుందని ఇది సరైన పద్ధతి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం వల్ల ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో కార్మికుల అందరికీ కష్టజీవులకి ప్రజలకు ఒరిగింది ఏమి లేదని తెలిపారు. కార్మికులు కర్షకులు రైతులు ప్రజలు ఈనెల 16న దేశవ్యాప్తశములో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బడ్జెట్లో ఏదో ఉంటుందని ఊహిస్తే వ్యవసాయ రంగానికి, రైతులకు సర్వం ఉండి చేయి చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో కనీసం మద్దతు ధర అమలు గురించి ప్రస్తావన లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాట సుధాకర్, గుండెబోయిన రాజు, సీఐటీయూ మండల కార్యదర్శి యాతం సమ్మయ్య, వ్యాకాసా మండల కార్యదర్శి వడ్లకొండ సుధాకర్, మండల కార్యదర్శి నక్క యాకయ్య, సిద్ధం సోమయ్య, నల్ల తీగల శ్రీనివాస్, సాగి నరసింహం, బంగారు చిరంజీవి, ఎర్ర రవి, పెద్ద రాములు, గంగరాజు, శంశొద్దీన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం







నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

బీఆర్ఎస్ నాయకులు బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని అవమాన పరుస్తూ మాట్లాడినట్లు ఆరోపిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు, నాయకులు బాల్క సుమన్, టిఆర్ఎస్ అగ్ర నేత కేసిఆర్, కేటీఆర్, హరీష్‌రావుల చిత్రపటాలకు చెప్పుల దండవేసి ఊరేగించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఎక్కడైనా అనవసర వ్యాఖ్యలు, అభ్యంతరమైన వ్యాఖ్యలు చేసిన పార్టీ శ్రేణులు ఊరుకోవని నాయకులు హెచ్చరించారు. బాల్క సుమన్‌పై చట్టపరిధిలో విచారణ చేసి తన విధంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర, పట్టణాధ్యక్షురాలు కౌన్సిలర్ జక్కుల అనిత, జనగామ మండలాధ్యక్షురాలు కాముని జయ, కౌన్సిలర్లు గాదెపాక రామచంద్రం, రామగళ్ళ విజయ్, నాయకులు బడికె కృష్ణస్వామి, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, పిట్టల సతీష్, పిసిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మేడే శ్రీనివాస్, గల్సన్ సెక్రెటరీ సిద్ధిరాములు, ఆకు లక్ష్మయ్య, బండారి శ్రీనివాస్, పలువురు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జఫర్‌గడ్ :** మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు నూకల ఐలయ్య అద్వర్యంలోం బీఆర్ఎస్ నేత బాల్కసమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండలాధ్యక్షుల నూకల ఐలయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసి నోటికొచ్చినట్లుగా మాట్లాడితే నాలుక చిరేస్తామని, తగిన బుద్ధి చెప్పడం ఖాయమని, తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని లేకుంటే తీవ్రమైన పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నెబోయిన బిక్షపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ మండలాధ్యక్షులు చిట్టిమల్ల కృష్ణమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఇల్లందుల బాబు, మైనార్టీ మండలాధ్యక్షులు ఏండి ముక్తర్ అలీ, మండల నాయకులు మామిడాల సోమనారా యణ, మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు గాదె పర్వీన్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు సముద్రాల సత్యనారాయణ, జాఫర్‌గడ్ వన్ టూ గ్రామ శాఖ అధ్యక్షులు నీలం రాజయ్య, మంచాల అనిల్, మామిడాల మధుబాబు పాల్గొన్నారు.

### మతిస్థిమితంలేక మాట్లాడుతున్నారు...

సీఎం రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను స్టేషన్‌ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ఖండించారు. మంగళవారం మండల కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలపై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని తెలిపారు.

**బచ్చన్నపేట :** బాల్క సుమన్ పిచ్చి లేసిన కుక్కలాగా మాట్లాడడం జరిగిందని బచ్చన్నపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు. బాల్క సుమన్ ప్రవర్తన మార్చుకోవాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నువ్వు ఎక్కడ కనపడ్డ ఊరికించి కొడతారని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

**పాలకుర్తి :** ఉద్యమాల పేరుతో, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి కోట్లకు పడగలెత్తిన కల్వకుంట్ల కుటుంబానికి బానిసగా వ్యవహరిస్తున్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ హెచ్చరించారు. బాల్క సుమన్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎంపీ విజయసాయి రెడ్డి వ్యాఖ్యలు ఖండించారు. అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై పాలకుర్తి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రాజీవ్ చౌరస్తాలో బాల్క సుమన్, విజయసాయిరెడ్డి దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌మండలాధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, పెద్ది కృష్ణమూర్తి గౌడ్, ధారావత్ సురేష్ నాయక్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్యలు, అనుముల మల్లారెడ్డి, యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, యువజన అధ్యక్షులు మాదాసు హరీష్ గౌడ్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు గాదెపాక భాస్కర్, ఎస్టి సెల్ అధ్యక్షులు లావుడ్యా భాస్కర్ నాయక్, బిసి సెల్ అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్, యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, పట్టణాధ్యక్షులు కమ్మగాని నాగన్న, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**లింగాలగణపురం :** అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ పై విచారణ జరిపి అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని జైల్లో పెట్టి శిక్షించాలని సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపిటిసి గుగ్గిళ్ళ నర్సయ్య పోలీసుస్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు.



## రవికి డాక్టరేట్ రావడం అభినందనీయం

నవతెలంగాణ-పాలకుర్తి

ఒగ్గు కళాకారుడు ఒగ్గు రవికి డాక్టరేట్ రావడం అభినందనీయమని లక్ష్మీనారాయణ పురం మాజీ సర్పంచ్ మల్యాల సరిత పరుశరాములు అన్నారు. ఒగ్గు కళ నాటకీయ లక్షణాలు అంశంపై డాక్టరేట్ పొందిన ఒగ్గు రవిని మంగళవారం మండలంలోని లక్ష్మీనారాయణపురంలో 2017, 2021 బ్యాచ్‌కు చెందిన ఒగ్గుడోలు బృందం కళాకారులతో పాటు బోనాలు,కోలాటాల మహిళ బృందాలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్యాల సరిత పరుశరాములు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ఒగ్గు కళాకారులకు శిక్షణ ఇచ్చి ఒగ్గుకలకు ఒగ్గు రవి జీవం పోశారని తెలిపారు. దేశ, విదేశాల్లో ఒగ్గుకలను ఒగ్గు రవి ప్రదర్శించారని, వేల సంఖ్యలో ఒగ్గు కళాకారులను తయారు చేసిన ఘనత ఒగ్గు రవికి దక్కిందన్నారు. ఒగ్గు కళాకారుడు చుక్క సత్తయ్య స్ఫూర్తితో ఒగ్గు కలలో ఒగ్గు రవి తన నైపుణ్యాన్ని ప్రపంచానికే చాటి చెబుతున్నారని కొనియాడారు. డాక్టరేట్ పొందిన రవి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలోమాజీ ఉపసర్పంచ్ బొడిగె ప్రదీప్ గౌడ్, ఒగ్గు కళాకారులు మజ్జిగ కృష్ణ, మల్యాల కృష్ణ మజ్జిగ వీరస్వామి, మజ్జిగ రమ, దయ్యాల ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్‌కు ఎంపీ టిక్కెట్టు కేటాయించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

క్రైస్తవులకు మద్దతుగా నిలిస్తోనే, ప్రజాక్షేత్రంలో అనేక సేవలు అందిస్తున్న సెయింట్ పాల్ పాఠశాల అధినేత, కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వరంగల్ పార్లమెంటు అస్పెరెంట్ ఎంపి మోజెస్ ఆనంద్ కుమార్‌కు టిక్కెట్టు కేటాయించాలని నియోజకవర్గ పాస్టర్ల ఫెలోషిప్ నాయకులు కోరారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని బేతెల్ ప్రార్థన మందిరంలో నియోజక వర్గ పరిధిలోని పాస్టర్స్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మోజేస్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపి పాలనలో క్రైస్తవులు అభద్రతా భావంతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ క్రైస్తవులకు అండగా నిలిస్తుందన్నారు. అనంతరం ఆనంద్ కుమార్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపి టిక్కెట్టు కేటాయించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నియోజకవర్గంలోని అందరూ పాస్టర్లు మద్దతుగా నిలుస్తా మని తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో కేసీ జాన్ బన్నీ, థామస్, మార్టిన్ లూథర్, గడ్డం ప్రతాప్, మోజస్ రావు, సీమోను, కాలేబు, రమేష్, బి.జయరాజు జోసఫ్ కుమార్, సంపత్, కొర్నేలు, ఆనందం, ప్రభుదాస్, పాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ పంట నష్టపరిహారం చెల్లించాలి : కర్ణాకర్

జనగామ కలెక్టరేట్-నవతెలంగాణ



జనగామ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ జనగామ అసెంబ్లీ స్వతంత్ర కాంటెస్టెడ్ ఎమ్మెల్యే యాసారపు కర్ణాకర్ జనగామలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మార్చి, ఏప్రిల్ నెలలో కురిసిన వడగండ్ల వర్షాలకు జనగామ జిల్లాలో చాలా గ్రామాలకు చెందిన 42 వేల ఎకరాల్లో పంట తీవ్రంగా నష్టం జరిగి 26 వేల మంది రైతులు నష్టపోయినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఎకరానికి పదివేల నష్టపరిహాన్ని ఇస్తామని ప్రకటించి ఇవ్వలేదని, ప్రస్తుత అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయినా రైతులను ఆదుకోవాలని కోరారు. రెండో రోజు దీక్ష శిబిరానికి ఉద్యమకారుడు సీసా శ్రీధర్ గౌడ్ సంఘీభావం తెలిపి పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా రైతుల శ్రేయస్సు కోసం చేస్తున్న దీక్షలో రైతుస్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి శివరాంగౌడ్, రైతులు గాజుల నరసింహులు యాదవ్, చెరుకూరి శ్రీశైలం యాదవ్, చెరుకూరి మహేందర్ యాదవ్, గాజుల రాజు యాదవ్, శివ కుమార్, బాలగోని పరశురాములు, గాజులపాటి వీరు పాల్గొన్నారు.

## గుళ్లలో దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-బచ్చన్నపేట

గుళ్లలో దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై కంకల సతీష్ తెలిపారు. ఆదివారం పెట్రోలింగ్‌లో భాగంగా బచ్చన్నపేట బస్‌స్టాండ్ వద్ద ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో విచారించగా మాచర్ల రాజు అని తెలిపి, గత 6 నెలల క్రితం పోచన్నపేట దుర్గా మాత, సాల్వపూర్ కొండ పోచమ్మ ఆలయాల్లో దొంగతనం చేసినట్లు ఒప్పుకోవడంతో అతడి వద్ద దొంగిలించిన సొత్తు రికవరీ చేసి జనగామ కోర్టులో హాజరు పరచగా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ప్రతిభ కనబర్చిన ఎస్సై సతీష్, కానిస్టేబుల్‌లు అనిల్ జమాలుద్దీన్‌లను ఏసీపీ దేవేందర్ రెడ్డి, సీఐ సాయి రమణ అభినందిచారు.



## చెకుముకి పోటీలను విజయవంతం చేయండి

- జేవీవీ రాష్ట్ర అధ్యక్షులు కోయా వెంకటేశ్వర రావు

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కేంద్రంలో ఈ నెల 9,10,11 తేదీల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ పోటీలను విజయవంతం చేయాలని జేవీవీ రాష్ట్ర అధ్యక్షులు కోయా వెంకటేశ్వర రావు పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ రాష్ట్ర స్థాయి పోటీల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ పోటీలకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. జిల్లా అధ్యక్షులు మర్రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల అసక్తిని, శాస్త్రీయ దృక్పథం అలవర్చడానికి పోటీలు ఉపయోగపడతాయన్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది విద్యార్థులకు చెకుముకి సైన్స్ సంబురాలు పేరుతో ప్రతిభా పాటవ పరీక్షలు గత 34 సంవత్సరాలుగా జనవి జ్ఞాన వేదిక నిర్వహిస్తోందని తెలిపారు. రాష్ట్ర స్థాయి సంబురాలను జనగామ జిల్లాలోని ఏకశిల కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి 33 జిల్లాల నుండి 99టీంలు అనగా 297 మంది విద్యార్థులు, 99గైడ్ టీచర్లు హాజరవుతున్నారని చెప్పారు.ఈ సమావేశంలో ప్రొఫెసర్లు ఆదినారాయణ, బిఎస్. రెడ్డి, లక్ష్మారెడ్డి, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మర్రెడ్డి, రవీందర్, చంద్రశేఖర్ రావు, శోభన్ రెడ్డి పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలకు టీవీ, సౌండ్ బాక్స్ వితరణ

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని కునూరు ప్రభుత్వ పాఠశాలకు కూనూర్ గ్రామస్తులు ఎన్నారై పల్లెపాటి రాజకుమార్ రెడ్డి 80,000 రూపాయల విలువ గల రెండు ఎల్ఈడి టీవీలు, సౌండ్ బాక్స్‌లు విద్యార్థులకు సాంకేతిక, మానసిక, ఆధ్యాత్మిక చారిత్రిక, సామాజిక అంశాల బోధనకు ఉపయోగపడు వస్తువులను విరాళంగా అందజేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి అభివృద్ధిని సాధించి మంచి పౌరులుగా ఎదగాలని వారికి ఆశీర్వదించారు. పాఠశాల సిబ్బంది దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే.సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.



## చుక్కా రామయ్య ఫౌండేషన్ సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని తొర్రూరు గ్రామానికి చెందిన సర్దార్ యాదమ్మ ఇటీవలే మృతి చెందడంతో మంగళవారం డాక్టర్ చుక్కారామయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ అధ్యక్షులు మాచర్ల పుల్లయ్య 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు డాక్టర్ చుక్కారామయ్య ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ అనుముల మహేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అనుముల మల్లారెడ్డితో పాటు మృతురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుండి పారిశుద్ధ్య పనులపై గ్రామసభలు

- ఎంపీడీవో అశోక్ కుమార్

నవతెలంగాణ-పాలకుర్తి

నేటి నుండి పారిశుద్ధ్య పనులపై గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో వనపర్తి అశోక్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని 36 గ్రామపంచాయతీలను 13 క్లస్టర్లుగా ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించిందని తెలిపారు. ప్రత్యేక అధికారుల పాలనలో ప్రత్యేక పారిశుద్ధ్య పనుల కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈనెల 7 నుండి 14 వరకు గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహిస్తామన్నారు. గ్రామాల్లోని ప్రత్యేక అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపడతామని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పారిశుధ్య పనుల వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

## డీజీపీ రవిగుప్తా నేర సమీక్ష



నవతెలంగాణ-డెస్క్

తెలంగాణ రాష్ట్ర డీజీపీ రవి గుప్త మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య జిల్లా కేసుల వివరాలు తెలిపారు. ఈ సమీక్షలో ఏఎస్పీ మాట్లాడుతూ డిసెంబరు నెలలో మొత్తం నేర పరిశోధన గ్రేవ్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ అండ్ ప్రాసిక్యూషన్, మహిళలపై నేరం, ఫోక్స్ చట్టం కేసులు, ఎస్సీ, ఎస్టీ, ఎన్‌డీపీఎస్ చట్టం కేసులు, ఫంక్షనల్ వర్టికల్స్, సైబర్ క్రైమ్స్, హెచ్ఆర్ఎంఎస్‌పై వివరాలు అందజేశారు. ఈ సమీక్షలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, టౌన్ డీఎస్పీ సత్యనారాయణ, సీసీఎస్ డీఎస్పీ మోహన్, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్స్ డీఎస్పీ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్ అధికారులు పాల్గొన్నారు.


# నవతెలంగాణ 4

# మహబూబాబాద్

బుధవారం | ఫిబ్రవరి 07, 2024 | www.navatelangana.com


## టాలెంట్ టెస్ట్ సద్వినియోగం చేసుకోవాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-డెస్క్

పదవ తరగతి విద్యార్థుల భయందోళనలు పోగోట్టడానికి, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 9,10 తేదీలలో నిర్వహించే 10వ తరగతి టాలెంట్ టెస్ట్‌ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పుట్ల మధుకోరారు. మంగళవారం కురవి మండలంలోని నేరడ మోడల్ స్కూల్, నేరడ, కురవి, మోద్గులగూడేం, సిరోల్, కాంపెల్లి హై స్కూల్లలో ప్రచారం నిర్వహించి కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టాలెంట్‌టెస్ట్ పదవతరగతి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని, వివరాలకు 9948154021 సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమం డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు, మండలాధ్యక్షుడు వీరేందర్, నాయకులు మహేష్, వినయ్, ప్రవీణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.




## హైదరాబాద్‌లో జరిగే ర్యాలీనీ విజయవంతం చేయండి

నవతెలంగాణ-బయ్యారం

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మజ్దూర్ అధికార్ సంఘర్ష్ అభియాన్ (మసా) ఆధ్వర్యంలో 8న హైదరాబాద్‌లో జరిగే ప్రదర్శనలో పెంకు కార్మికులు పాల్గొని వియయవంతం చేయాలని సంఘం నాయకులు కోరారు. మంగళవారం మండలంలోని విజయలక్ష్మి, పూర్ణా,మాతా వైష్ణవి టైల్స్ ఫ్యాక్టరీలలో గ్రూప్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జడ సీతారామయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని, కార్మిక చట్టాలను సవరణ చేసి కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు. దేశంలో కార్పొరేట్ శక్తులకు, బడా వ్యాపారస్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరణ చేస్తుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎందరో కార్మికుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న 8 గంటల పని దినాన్ని 12 గంటల పని దినంగా మోడీ ప్రభుత్వం తీసుకువచ్చి కార్మికుల శ్రమని కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందన్నారు. మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడి దారులకు అప్పనంగా విక్రయిస్తు ప్రైవేట్ పరం చేస్తుందన్నారు. దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయిందని, ప్రభుత్వ ఉద్యోగాలలో రిక్రూట్ మెంట్ దాదాపుగా ఆగిపోయిందన్నారు. ఒక వైపు శ్రామిక ప్రజలు తీవ్ర సంక్షభంలో కూరుకుపోతూ పెట్టుబడిదారీ వర్గంచే నిరంతరం దోపిడీకి గురవతూనే మరోవైపు మత, కుల, వివక్ష, హింసా రాజకీయాలలో చిక్కుకు పోతున్నారని, బీజేపీ, బీఆర్ఎస్ వంటి ఫాసిస్టు శక్తులు రాజకీయ ప్రయోజనాల కోసం మతాన్ని సాధనంగా ఉపయోగించు కుంటున్నారన్నారు. మాసా పిలుపులో భాగంగా హైదరాబాద్‌లో జరిగే కార్మిక ప్రదర్శనలో పెంకు కార్మికులతో పాటు అన్ని వర్గాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రసిడెంట్ బి.రాంసింగ్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె మదార్, సహాయ కార్యదర్శి ఎ.వీరభద్రం, నాయకులు దుర్గాప్రసాద్, శంకర్, లక్ష్మీనారాయణ, రాజు, రవీందర్, ఉప్పలయ్య, భద్రమ్మ, పద్మ, మోహన్, నర్సింహారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచులకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని బిచురాజుపల్లి, బాల్నిధర్మారం మాజీ సర్పంచ్‌లు నాతి కృష్ణ, దార ఆనంద్, మాజీ ఉపసర్పంచ్ కే.శ్రీనివాస్ రెడ్డిలను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మంగళవారం ఆయా గ్రామ పంచాయతీలలో జరిగిన కార్యక్రమానికి వివిధ సంఘాల నాయకులు గత ఐదు సంవత్సరాలుగా వారు గ్రామాలకు చేసిన సేవలను గుర్తించుకుంటూ వారిని ఘనంగా సన్మానించి శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కొప్పెర శ్రీనివాస్, బత్తుల వెంకట్ రెడ్డి, బొజ్జ విజయ్, గౌని యాదగిరి, సుధాకర్, వెంకన్న కృష్ణ, సర్వేశ్, లింగన్న, భద్రయ్య, రవి పాల్గొన్నారు.



## విద్యుత్ సిబ్బంది అంకితభావంతో పని చేయాలి

- విద్యుత్ శాఖ ఎస్ఈ సురేష్

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అమలు చేయబోతున్న గృహజ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా పొందుటకు అర్హులైన విద్యుత్ వినియోగదారులను గుర్తించుటలో విద్యుత్ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని మహబూబాబాద్ విద్యుత్ శాఖ ఎస్ఈ జె. నరేష్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వినియోగదారులను గుర్తించేందుకు ఈనెల విద్యుత్‌బిల్లులు జారీ చేసే సమయంలో ప్రతి వినియోగదారుడు నుండి ఆహార భద్రత కార్డు నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, మొబైల్ ఫోను నెంబర్ సేకరించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన లబ్దిదారులని గుర్తించే ప్రక్రియలో ఏలాంటి పొరపాట్లు జరగకూడదన్నారు. ప్రతి వినియోగదారుడికి ఈ పథకం వర్తించేలా కృషి చేయాలని ఆదేశించారు. అందుకు అవసరమైన సూచనలు చేస్తూ సిబ్బంది అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్, ఏడిఈ, ఏఈలు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

## మార్చి 3న ఛలో ఖమ్మం జయప్రదం చేయండి

- సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి రవి

నవతెలంగాణ-తొర్రూరు

భారతదేశంలో నూతన ప్రజాసామిక విప్లవ లక్ష్యంగా మార్చి 3న ఖమ్మంలో మూడు విప్లవ సంస్థలు ఐక్యత జాతీయ బహిరంగ సభ జయప్రదానికై ప్రజలు కదిలి రావాలని సీపీ ఎంఎల్ ప్రజాపంథా మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం తొర్రూరులోని ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలలో మహాసభల కరపత్రాన్ని పంచుతూ ఖమ్మం సభకు రావలసిందిగా కోరారు. మన లో రోజు రోజుకు పెరిగిపోతున్న అసహనాన్ని, పేదరికాన్ని, నిరుద్యోగాన్ని, ఆకలి చావులను రూపుమాపాలంటే విప్లవం ఒకటే పరిష్కారం అన్నారు. ఆ క్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా, సీపీఐ ఎంఎల్, పిసిసి సిపిఐ ఎంఎల్ అనే మూడు విప్లవ సంస్థలు ఐక్యమై వర్గ పోరాటాలను తీవ్రతరం చేసే లక్ష్యంగా ముందుకు సాగు ఉన్నాయని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేదల కష్టాలను, బాధలను విస్మరించి, ఇచ్చిన హామీలు మరిచి దేవుడు గుడి హిందుత్వం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. 2024లో ఎన్నికల్లో వామపక్ష ప్రజాతంత్ర దేశ భక్తులంతా ఐక్యం కాకపోతే రానున్నది హిందూ ఫాసిస్టు రాజ్యమేనని నిన్న పార్లమెంటులో మోడీ మాట్లాడిన మాటలతో స్పష్టమైందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని అది ఇచ్చిన రిజర్వేషన్లను పరమత సహనాన్ని రద్దు చేయనున్న ఆర్ఎస్ఎస్, బిజెపి కుట్రలనితిప్పి కొట్టడానికి దేశభక్తులంతా ఐక్యం కావాలని పిలుపు నిచ్చారు. తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజపల్లి వీరన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు హామీల గ్యారెంటీల అమలును వేగవంతం చేయాలన్నారు. తొర్రూర్ డివిజన్ నుంచి వేలాదిగా ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు తరలిరావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ సీనియర్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, ఊడుగుల రాములు, ఎరువు అనిల్, సెగ్గం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



# 16న దేశ వ్యాప్త భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి





నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని గంధంపల్లి ఆశా కార్మికులతో ఎం.రమణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ ఆశాల పట్ల వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వ బిజెపి విధానాలను నిరసిస్తూ కనీస వేతనం 26 వేల ఇవ్వాలని, ఎన్‌హెచ్ఎంకు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని, పని భారం తగ్గించాలని, స్కీంవర్కర్లలో భాగమైన ఆశలను కార్మికులుగా గుర్తించాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్.హెచ్ఎం స్కీంకు బడ్జెట్ తగ్గించి నిర్వీర్యం చేస్తూ ఆశాల విధానాలకు వ్యతిరేకంగా, తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సంతకాల సేకరిస్తూ, ఫిబ్రవరి 16 న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.కమల, పద్మ, స్వరూప, చంద్రకళ, సావిత్రి, వెంకటలక్ష్మి, సుగుణ, స్వర్ణలత, రాంబాయి, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

### ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి : సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

**మరిపెడ :** ఆశా వర్కర్లతో సర్వచాకిరీ చేయిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఆశా వర్కర్ల కనీస వేతనం పెంచాలని సోయి లేదని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని ఆశ వర్కర్ల విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి సీఐటీయూ మండల కన్వీనర్ దుండి వీరన్న అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి ఉపేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్ల స్థితిగతులను మరిచిపోయి కేంద్ర ప్రభుత్వం వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వకుండా వారిని వారి కుటుంబాలను ఆర్థికంగా, విద్య వైద్య పరంగా దూరం చేస్తూ వారిని అప్పుల ఊబిలోకి నెట్టి వేస్తుందని కుంట ఉపేందర్ ప్రభుత్వాలపై మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యవసాయ కూలీల స్థితిగతులను పట్టించుకోకుండా మతం పేరుతో కులం పేరుతో ప్రభుత్వాన్ని ఇటు రాజకీయాన్ని నడిపిస్తూ ప్రజలను ప్రజాసమస్యల మీద పోరాడకుండా పక్క దారి మళ్ళించడానికి ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ప్రయత్నాన్ని కార్మిక, కర్షకులు అందరూ కలిసి వారు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని కార్మికుల పక్షాన కార్మికుల్ని కోరారు. కార్మికులే ఐక్యమై కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఈనెల 16న జరగబోయే కార్మిక కర్షకుల దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయడానికి వేలాది మంది కార్మికులు పాల్గొనాలని కోరారు. అనంతరం ఆశా వర్కర్లు కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న సీఐటీయూ కార్మిక జెండాని మాకు అండగా ఉంటుందని భావించి వారంతా సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా మరిపెడ మెడికల్ ఆఫీసర్‌కు సమ్మె నోటీసులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య, ఆశావర్కర్ల యూనియన్ మండలాధ్యక్షులు ఆసియా బేగం, కార్యదర్శి ఉపేంద్ర, కోశాధికారి సునీత, సబ్ సెంటర్ బాధ్యులు సునీత, శారద, లలిత, శైలజ, సుల్తాన్ బేగం, భార్గవి, రమాదేవి, శారద, జ్యోతి, రేణుక, జి.జ్యోతి, ఉమా, మాధవి, రహేళ పాల్గొన్నారు.



### భారత్ బంద్‌కు అఖిలపక్షం సంపూర్ణ మద్దతు

**డెస్క్ :** బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెలలో 16న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌కు అఖిలపక్షం సంపూర్ణ మద్దతు ఇస్తుందని వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో మంగళవారం జరిగిన అఖిల పక్షం సమావేశంలో ఆయన ప్రసంగించారు. బిజెపి ప్రభుత్వం గత 10ఏళ్ల పాలనలో సంపన్న వర్గాలు మరింత సంపన్నులుగా, పేద ప్రజలు మరింత పేదలుగా దిగజారారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు బలవంతంగా నల్ల చట్టాలను తీసుకురాగా దేశ వ్యాప్తంగా అన్న దాతలు ప్రాణాలకు తెగించి చేసిన సుదీర్ఘ పోరాటంలో వందలాది మంది రైతులు చనిపోయారని ఆవేదన వెలిబుచ్చారు.

కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తూ తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, అర్హులైన పోడు సాగు దారులకు హ క్కు పత్రాలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో జరుగుతున్న ఈ సమ్మెలో పార్టీలకు అతీతంగా రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, కార్మికులు, కర్షకులు, కూలీలు వేల సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిటీసి శీలం శెట్టి రమేష్, అఖిల పక్షం నాయకులు కందునూరి శ్రీనివాస్, జి.సక్రు, వై.క్రిష్ణ రెడ్డి, ఎ.వెంకన్న, టి.కృష్ణ, కె.కవితా, బి.హరి నాయక్, జె.వెంకన్న, కె.సత్యం, ఐ.గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్‌కు 10 చెప్పులతో రిటర్న్ గిఫ్ట్

- మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్

నవతెలంగాణ-డెస్క్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్‌కు పది చెప్పులతో రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ హెచ్చరించారు. మంగళవారం మహబూబాబాద్ నియోజకవర్గ కేంద్రంలో అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నాయకుడు బల్కా సుమన్‌ను ప్రేరేపిస్తున్న బిఆర్ఎస్ నాయకుడు కేటీఆర్, దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ పాల్గొని మీడియాతో మాట్లాడారు. అరె.. సుమన్ నువ్వు ఒక చెప్పు చూపిస్తే పది చెప్పులతో రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని, అదే చెప్పులతో నీ మెడలో వేసి ఊరేగిస్తామని, ఇటువంటి చిల్లర రాజకీయాలు చేయటం మానుకోవాలని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డిపై నువ్వు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని లేదంటే నీకు రాజకీయ భవిష్యత్తు ఉండదని ఉండదని ఎద్దేవా చేశారు. సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వకుంటే మీ బ్రతుకులు ఏమిటో తెలుసుకోవాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్, పింర్రాల రాందాసు, ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ వెంకట్ నాయక్, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుణగంటి కమలాకర్, జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ అన్సారీ, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి, విజయలక్ష్మి, ఐఎన్‌టియుసి రామ్ శెట్టి వీరేందర్, మాజీ జెడ్పీటీసీ జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, సిరిపురం వీరు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి శాంతన్ రామరాజు, టౌన్ కార్యదర్శి బండారి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



**గూడూరు :** బాల్క సుమన్ చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని గూడూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి అన్నారు. మంగళవారం గూడూరు మండల కేంద్రంలో ఉల్లిగడ్డ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నువ్వు ఒక చెప్పు చూపిస్తే పది చెప్పులతో రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని,అదే చెప్పులతో నీమెడలో వేసి ఊరేగిస్తామని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి పై నువ్వు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే నీకు రాజకీయ భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ రేగా వెంకటేశ్వర్లు, మండల సీనియర్ నాయకులు కోర కుమారస్వామి, మండల నాయకులు ఎస్.కె ఖదీర్ పాష, మండల కాంగ్రెస్ కార్యదర్శి కందిక కృష్ణ, మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కందిక శంకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు సురేష్, మహేష్, సప్పట్ల రాము తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరు :** నేత బాల్క సుమన్ సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడం దారుణమని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్లో బాల్క సుమన్ చిత్రపటాన్ని దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా





సంతోష్ మాట్లాడుతూ ప్రజలు చిత్తుగా ఓడించినా సుమన్‌కు బుద్ధి లేదన్నారు.నోటి కొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాజకీయాల్లో ఈ తిట్లకు సృష్టి కర్త కేసీఆర్ అని, అధికారం తల కెక్కి అందరిని ఇష్టమొచ్చినట్టు కేసీఆర్ తిట్టారని, అధికారం కోల్పోయిన తర్వాత కూడా మార్పు రావడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్‌కు భవిష్యత్ లేదని,ఆ పార్టీ ఖాళీ అవుతుందని వ్యాఖ్యానించారు.బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. సీఎం స్థాయి వ్యక్తిపై చెప్పు చూపుతూ విమర్శలు చేయడం సిగ్గుచేటని తెలిపారు. దిగజారుడు రాజకీయాలు బీఆర్ఎస్ నాయకులు మానుకోవాలని హితవు పలికారు. విమర్శలు మరో మారు పునరావృతం అయితే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి, కౌన్సిలర్లు రోజా ప్రభుదాస్, భూసాని రాము, నర్సుటి గజానంద్, నాయకులు అచ్చిరెడ్డి, ధర్మారపు మహేందర్, నాగయ్య, దీకొండ మధు, బి.వెంకన్న యాదవ్, కల్లూరి కుశాల్, మొగుళ్ళ లింగన్న గౌడ్, వెన్నం సోమిరెడ్డి, ఇట్టే సోమిరెడ్డి, ఇమ్మడి శీను, వీరన్న గౌడ్, నల్లమాస మహేష్, సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

# చేతి పంపుల సంగతి ఇంతేనా..?

- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మరిపెడ



మండలంలో చేతి పంపులు నిరుపయోగంగా మారిన పరిస్థితి నెలకొంది. ఎండాకాలం రానున్న నేపథ్యంలో ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో తాగునీటికి కొరత ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరిపెడ మండలంలో 44 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 602 చేతిపంపులు ఉన్నాయి. ఇందులో 50 చేతి పంపులు సీజనలో మాత్రమే పనిచేస్తాయని, మిగిలిన 49 పంపులు పడాబడ్డాయి, ఇప్పటికే కొన్ని తండాలలో తాగునీరు దొరకగా గిరిజన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చాలా గ్రామాలలో మిషన్ భగీరథ నీరు గ్రామాలలో లీకేజీలతో కలుషితమవుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి, చేతిపంపుల నీళ్ల సురక్షితమని పలు తండాల వాసులు తెలిపారు. మిషన్ భగీరథ ప్రభావంతో చేతిపంపులను పట్టించుకునే నాథుడు లేక నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరినట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు బ్యారేజీలకు పిల్లర్లులు దెబ్బతినీ సాగినీటి జలాలకు నీళ్లు వదలక పోవడంతో సాగునీరు, తాగునీరు కొరత ఏర్పడే ప్రమాదం ఉందని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే పాలేరు రిజర్వాయర్ నుండి నీటి శాతం తగ్గడంతో మిషన్ భగీరథ నీళ్లను సరఫరా చేయలేక రాత్రి వేళలో పంపు సెట్లు ఆగిపోతున్న పరిస్థితి నెలకొంది. తక్కువ ఖర్చుతో ఉపయోగంలోకి వచ్చే చేతిపంపులు ఉపయోగించుకుంటే బాగుంటుందని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. నిరుపయోగంగా ఉన్న పంపు చెట్లను రిపేర్ చేయాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# గ్రామాల్లో సమస్య సృష్టించింది టీఆర్ఎస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

నవతెలంగాణ-డెస్క్

ప్రతి గ్రామంలోనూ గిరిజన తండాలలో చేల్లని పట్టాలు ఇచ్చి ప్రజలను ఒక ఓటరుగానే వాడుకొని ప్రజల సమస్యలు తీర్చకుండా భూకబ్జాలకు దిగజారి సమస్యలను సృష్టించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. మండలంలోని చిన్ననాగారం, కోమటిపల్లి గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజలతో ముఖాముఖి అనే కార్యక్రమాన్ని నిర్వహించి ఏ సమస్య అయినా ప్రజల్లోనే పరిష్కారం చేయాలని మానుకోటలోనే మొదటి గ్రామపంచాయతీ చిన్ననాగరంలో ప్రత్యేక అధికారులతో పంచాయతీ కార్యదర్శులతో కలిసి నిర్వహించారు. చిన్ననాగారం గ్రామంలో చేల్లని పట్టాలు ఇచ్చి130 సర్వే నెంబర్ ద్వారా రైతులకు అనేక ఇబ్బందులు పడుతున్నామని, గ్రామంలోని చెరువులను కబ్జా చేసిన వారిపై పట్టా ఉన్నాయని గ్రామంలోని ముదిరాజ్‌లు మా చెరువు మాకే కావాలి అని న్యాయం చేయమని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.గత ప్రభుత్వంలో సర్పంచులు చేసినటు వంటి పనులకు ఇంకా డబ్బులు రాలేదని మురళి నాయక్ దృష్టికి తీసుకుపోగా త్వరలో బిల్లులను ప్రవేశపెట్టుతామని హామీ ఇచ్చారు.మురళి నాయక్ మాట్లాడుతూ జిల్లాకేంద్రం నుండి మొదలుపెడితే మారు మారుమూల ప్రాంతాలలో కూడా భూ సమస్యను చేపట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, గతంలో ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పల్లెల, పట్టణాల అభివృద్ధి చేపడుతుందని, గొర్రెల కోసం డిడి కట్టుకున్న గొల్ల కురుమలకు నగదు బదిలీ చేసే విధంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కురెళ్ళి సతీష్, జిల్లా కోఆర్డినేటర్ బైరు అశోక్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, ఎంపీటీసీలు కదిర జగన్, తమ్మడపల్లి రజిని కుమార్, సీనియర్ నాయకులు పోలోజు సోమయ్య చారి, ఈశ్వర చారి, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బాల్క సుమన్‌పై కేసు నమోదు చేయాలి

- రావుల కిషన్ రెడ్డి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ నాయకులు రావుల కిషన్ రెడ్డి మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జగదీష్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వ అధినేతపై అను చిత వ్యాఖ్యలు చేసినందుకు అతనిపై కేసు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసు కోవాలని కోరారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ రాబోయే ఎన్నికల్లో మరోసారి వారికి వారి పార్టీ నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్కే పాషా, గంధం సతీష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

- జెడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

బాధిత కుటుంబాలకు అండగాఉండి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామని జెడ్పీ ఫ్లోర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని హరిపిరాల మాజీ ఎంపీటీసీ జాటోత్ నాను నాయక్ భార్య భాజమ్మ (70) అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేష్, దుబ్బ తండా మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రవీందర్, కిషన్, బలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో ఆర్థిక అభివృద్ధి

- ఫీల్డ్ ఆఫీసర్ వరుణ్

నవతెలంగాణ-పాలకుర్తి



ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ పూజారి వరుణ్ తెలిపారు. మంగళవారం మండలంలోని తొర్రూర్ రైతులు సాగుచేసిన ఆయిల్ ఫామ్ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు రైతులకు బంగారు భవిష్యత్తును ఇస్తుందని, యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. జనగామ జిల్లాలో 6 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందని, మే నెల మొదటి వారంలో గెలలను కోయడం ప్రారంభించనున్నామని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు పై ప్రభుత్వం రాయితీలు అందిస్తుందని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఉద్యాన శాఖ అధికారి ధీరజ్ కుమార్, ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయిని మల్లారెడ్డి, రైతులు గోనె రవి, చిదురాల ఎల్లయ్య, నాయిని శ్రీనివాస్ రెడ్డి, బతోజు నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# 'పది' విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

**నవతెలంగాణ-గణపురం**

మండలంలోని చెల్పూర్ జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల సమయంలో అల్పాహారం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లాలో 11 మండలాల్లోని దాదాపు 4538 10వ తరగతి విద్యార్థులకు 36 రోజులు ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.10 చొప్పున అల్పాహారాన్ని అందించే బృహత్తర కార్యక్రమాన్ని కలెక్టర్ నిధుల నుండి ఏర్పాటు చేసినట్లు సెకండరీ విద్యాశాఖ ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్జేడి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా ఇష్టంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎం రామ్ కుమార్, ఏసీజీఎం రవీందర్ రెడ్డి, డీసీఈబీ సెక్రటరీ చంద్ర శేకర్, ఏడి రాజేందర్, అసిస్టెంట్ సెక్రటరీ భద్రయ్య, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, సత్యనారాయణ, ఓదెలు, చంద్రు, రాధా,జ్యోతి, నరేందర్, కల్పన, జయ, రియాజు పాల్గొన్నారు.

**పాఠశాలలను ఆర్‌జేడీ సందర్శన**

**మహదేవపూర్ :** మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత



పాఠశాలలను మంగళవారం వరంగల్ ఆర్‌జేడి సత్యనారాయణ రెడ్డి సందర్శించారు. వార్షిక పరీక్షల గురించి ఎలాంటి భయాం దోళనలకు గురికావొద్దని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాలల రికార్డులు తనిఖీ చేశారు. దేవానాయక్, మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు డి.శంకరయ్య, బుచ్చిరెడ్డి, సత్యం, ప్రకాష్ బాబు, తిరుపతి, రాజిరెడ్డి, కళ్యాణి, సర్వత్ సుల్తానా, అశోక్, ఉపాధ్యాయులు ఉన్నారు.

# ప్రజా సమస్యలు తీర్చేందుకే పల్లె నిద్ర

- ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు

**నవతెలంగాణ-భూపాలపల్లి డెస్క్**

ప్రజా సమస్యలు తీర్చేందుకే పల్లె నిద్ర అని, ఆర్థిక క్రమ శిక్షణతో 6గ్యారెంటీలను అమలు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం రాత్రి పలిమల మండల కేంద్రంలో బస చేసిన మంత్రి మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి రూ.3.5కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మారుమూల ప్రాంతమైన పలిమల అభివృద్ధికి కట్టుబడి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతాలుగా ఉన్న పలిమల మండలంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమీకృత మండల కార్యాలయాల భవనాన్ని నిర్మిస్తున్నామని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రూ.కోటి40లక్షలకు పైగా ఖర్చు చేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మండల వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలకు రూ.



90లక్షలు మంజూరు చేశారని, రూ.32లక్షలతో 2అంగన్‌వాడీ కేంద్రాలు నిర్మిస్తున్నామని అన్నారు. మరో రెండు కేంద్రాలను త్వరలోనే నిర్మిస్తామని అన్నారు. ఇటీవల నిర్వహించిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాలను ఆమోదించామని, పేదలందరికీ త్వరలో ఈ పథకాలను అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వం పట్ల అనవసరపు వదంతులు సృష్టిస్తున్నారని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా వథా ఖర్చులను నివారిస్తామని తెలిపారు. పలిమల మండల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. అంతకుముందు పలిమెల మండలం నుంచి హన్మకొండకు ఎక్స్‌ప్రెస్ బస్ నైట్ హాల్ట్ సర్వీసును ప్రారంభించారు. పంకెన గ్రామంలో కస్తూర్బాగాంధీ బాలిక పాఠశాలను సందర్శించి బోధనా పద్ధతులు అడిగి తెలుసుకున్నారు.

**పలిమెల ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలి**

పలిమెల ఎత్తిపోతల పథకం పునరుద్ధరించి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించే దిశగా అవసరమైన పనుల ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సంబంధిత ఇంజినీర్లను ఆదేశించారు. మంగళవారం వివిధ గ్రామాల ప్రజల నుంచి వారి సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం పలిమెల ఎత్తిపోతల పథకం పై మంత్రి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కాంగ్రెస్ హయాంలో రూ.6 కోట్లు ఖర్చు చేసి 900 ఎకరాలకు పైగా ఆయకట్టుకు సాగునీరు అందించే దిశగా ఐడిసి ద్వారా పలిమెల ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి ట్రయల్ రన్ పూర్తి చేశామని అన్నారు. అనంతరం ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని, రైతులకు ఆశించిన ఫలితం లభించలేదని అన్నారు. అంబట్టిపల్లి కింది వరకు సాగునీరు అం



దించే విధంగా మరో నీటి సౌలభ్యం కోసం ప్రయత్నించాలని అన్నారు. చిన్న, సన్న కారు రైతులకు ప్రయోజనం కలిగించేలా ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించి, ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు.

**ప్రభుత్వ భవనాలకు శంకుస్థాపన**

రూ.65లక్షలతో సమీకృత మండల కార్యాలయాల భవనం, రూ.కోటి43లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రూ.32లక్షలతో 2అంగన్‌వాడీ బిల్డింగ్‌ల పనులకు శంకుస్థాపన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేశారు.

మంత్రి వెంట జిల్లా కలెక్టర్, నేటిపారుదల శాఖ ఈఈ తిరుపతి రావు, డీఈ సురేష్, ఎంపీపీ బుచ్చక్క, ఎంపీటీసీ కళ్యాణిరాజేందర్, ఎంపీడీవో ప్రకాష్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామ్మోహన్‌రావు, జిల్లా కార్యదర్శి ఆకుతోట సుధాకర్, జిల్లా అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య

**నవతెలంగాణ-వాజేడు**




రాష్ట్రవ్యాప్తంగా లక్షల్లో ఉన్న మిగులు భూములను పేదలకు పంచాలని, ప్రభుత్వ స్థలాల్లో పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ఇంటి స్థలాల కు పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాలు సాధించుకునే వరకు పోరాటం చేయాలని గుడిసె వాసు లకు పిలుపునిచ్చారు. మంగళవారం వాజేడు మండలం గుడిసెల కేంద్రంలో రెండు రోజుల పాటు నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులను జి నాగయ్య ప్రారంభించి మాట్లాడారు. దేవుళ్ళ, మతం పేరుతో దేశంలో పేరుకు పోయిన ప్రజా సమస్యలను కేంద్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని అన్నారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరెడ్డి సాంబశివ మాట్లాడారు. దేశ సంపద బడా పెట్టుబడి దారులకు ధారాదత్తం చేస్తుందని అన్నారు. దేశంలో విద్యా, వైద్యం పేదలకు అందివ్వకుండా దేశ ప్రజలను రాముడి గుడి అంటూ ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు, చిట్టిబాబు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రఘుపతి, మండల నాయకులు దామోదర్, దేవయ్య, కష్ణబాబు, చంటి, సంతోష్, సౌమ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధిక దిగుబడులిచ్చే విత్తనాలు ఉత్పత్తి చేయాలి

**తెలంగాణ రాష్ట్ర విత్తనాభివద్ధి సంస్థ**

**మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కేశవులు**

**నవతెలంగాణ-గోవిందరావుపేట**



నాణ్యమైన అధిక దిగుబడులను ఇచ్చే సన్న రకాల విత్తనాలను రైతులు ఉత్పత్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కేశవులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర విత్తనాభి వృద్ధి సంస్థ కార్యాలయంలో స్థానిక విత్తన ఉత్పత్తి రైతులకు అవగాహన కార్యక మాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ కేశవులు హాజరై మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతాంగానికి ఆధునిక పద్ధతిలో మేలైన అధిక దిగుబడులిచ్చే విత్తనాలను అందించేందుకు ముందుకు సాగుతున్నామని అన్నారు. ప్రజలకు వినియోగంలో ఉన్న సన్న రకాలను మేలైన వాటిని రైతులు ఉత్పత్తి చేయాలని అ న్నారు. మేలైన సన్న రకం వరి వంగడాల ఉత్పత్తి, ఆధునిక పద్ధతులను వివరిం చారు. మండలంలోని రైతులకు మేలైన వంగడాలు అందుబాటులో ఉంచాల న్నదే తమ లక్ష్యమని అన్నారు. విత్తనోత్పత్తి రైతులు ఐక్యంగా కలిసి రావాలని సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వితనోత్పత్తి సంస్థ మండల కేంద్రం లోని ఆవరణలో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో ప్రొడక్షన్ మేనేజర్ సంధ్యారాణి, మార్కెటింగ్ మేనేజర్ ఎం ఆదినారాయణ రెడ్డి, వరంగల్ రీజియన్ మేనేజర్ రఘు, ఫీల్డ్ ఆఫీసర్ భిక్షపతి, కార్యాలయ సిబ్బంది శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క-సారలమ్మ జిల్లాగా నామకరణం చేయాలి

- పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు
- ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్
- తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్

**నవతెలంగాణ -తాడ్వాయి**



ములుగు జిల్లాకు సమ్మక్క సారలమ్మ జిల్లాగా నామకరణం చేయాలని పూజా రుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గుంజాల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం వనదేవతల సన్నిధిలో కరపత్రం ఆవిష్కరించి వారు మాట్లాడారు. కొత్త ప్రభుత్వం గజ్వేల్‌కు జోగులాంబ అని, సిరిసిల్లకు వేములవాడ రాజన్న అని, భువనగిరికి యాదాద్రి అని, కొత్తగూడెంకు భద్రాద్రి అని, భూపాలపల్లికి తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ జిల్లా అని, పేర్లు పెట్టారని చెప్పారు. అదేరకంగా ములుగు జిల్లాకు సమ్మక్క సారలమ్మ ములుగు జిల్లాగా నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. 23న వనదేవతల దర్శనానికి మేడారం వస్తున్న రేవంత్‌రెడ్డి అదేరోజు సమ్మక్క సారలమ్మ జిల్లాగా నామకరణం చేయాలని కోరారు. 2023లో ఫిబ్రవరి 6న పాదయాత్ర చేసినప్పుడు కూడా తాము అధికారంలోకొస్తే ములుగు జిల్లాకు సమ్మక-సారలమ్మ నామకరణం చేస్తామని హామీ ఇచ్చారని, అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధమైన జగ్గారావు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్, ఫోన్ చేసాను రాష్ట్ర నాయకులు నగరవేరి రాష్ట్ర కార్యదర్శి కోరిక ఉదయ్ సింగ్ శీనన్న, నవీన్, వేణు, తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కబ్బాక శ్రావణ్, పొదెం కష్ణ ప్రసాద్, చంద మహేష్, పొదెం రత్నం పాల్గొన్నారు.

## మేడారం బస్సులను వినియోగించుకోవాలి

- పరకాల డిపో మేనేజర్ రవిచందర్

**నవతెలంగాణ-చిట్యాల**

చిట్యాల మండల కేంద్రం నుండి ఈనెల 19న మేడారం జాతరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయనున్నట్లు పరకాల డిపో మేనేజర్ రవి చందర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం ముందు ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేయనున్న బస్సు ప్రాంగణాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర కోసం పరకాల ఆర్టీసీ ఆధ్వర్యంలో 40 బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చిట్యాల మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిలలకు ఉచిత సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం చిట్యాల మండల కేంద్రంలో ఉన్న బస్ స్టేషన్‌ను పరిశీలించి బస్టాండ్ కు బస్సులు వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది నందకుమార్, తిరుపతి ,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్, జిల్లా నాయకులు దొడ్డి కిష్టయ్య, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, క్యాతం మార్కండేయ, గుమ్మడి సత్యనారాయణ, సాంబశివుడు, శనిగరం మొగిలి, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయికి జంగేడు పాఠశాల విద్యార్థి ఎంపిక

**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**

ఇటీవల భూపాలపల్లిలో జరిగిన అంతర్ జిల్లా జావెలిన్ త్రో పోటీలో జంగేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వతరగతి విద్యార్థి పోడియం లక్ష్మయ్య ప్రథమ స్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జంగేడు పాఠశాలలో లక్ష్మయ్యను ప్రధానోపాధ్యాయులు చిలువేరు అశోక్ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ... ఈనెల 16న గుజరాత్‌లో జరగబోయే జాతీయస్థాయి జావలిన్ త్రో పోటీలలో లక్ష్మయ్య పాల్గొంటారని తెలిపారు. మహాముత్తారం మండలం సింగారం గ్రామంలో జన్మించి పేదరికంలో ఉండి కూడా జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. లక్ష్మయ్య మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు సృజన, ఉపాధ్యాయులు హనీఫ్, ముస్తాక్, బీఎస్ రెడ్డి, రవీందర్, బాబురావు రమణారెడ్డి, సర్దార్ సింగ్, రాజేంద్రమ్మ వాణి ,హేమలత, రమాదేవి, పల్లవి, వెంకటేశ్వర్లు, సుభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వేదిక్ అబాకస్ రాష్ట్రస్థాయికి ఎంజీఎం హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

**నవతెలంగాణ-గణపురం**




మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీలోని ఎంజీఎం హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో వేదిక్ అబాకాస్‌లో ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ సతీష్ తెలిపారు. గుర్తింపు పొందిన సంస్థ వేదిక్ ఆధ్వర్యంలో పాఠశాలలో స్టార్ జూనియర్, సీనియర్ విభాగాల్లో విద్యార్థులను గణిత మేధస్సులుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. పరకాలలోని ప్రైవేట్ పాఠశాలలో జిల్లాస్థాయి అబాకస్ పోటీలు నిర్వహించగా స్టార్ జూనియర్ విభాగంలో డి. రిషికేశ్వర్ ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడని అన్నారు. జూనియర్ విభాగంలో ప్రణీతరెడ్డి తృతీయ స్థానంలో, అహిల్ ఫరోజ్, చక్రిత, మణిరాం, జూనియర్ విభాగంలో మోనిష్, ప్రణీత్ రెడ్డి, నందు, పూజ శ్రీ సీనియర్ విభాగంలో బాబుర్ రయాన్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. స్టార్ జూనియర్ విభాగంలో దీక్షిత 19వ అలమ అభ్యాస్ ఇంటర్నే షనల్ లెవెల్ కాంపిటీషన్ పోటీలో విజయం సాధించిందని తెలిపారు. సదరు విద్యార్థులను, వారి తల్లిదండ్రులకు పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధుకర్, అభాకస్ ఉపాధ్యాయినిలు చందన, కావ్య పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె నోటీస్

**నవతెలంగాణ-వెంకటాపురం**



కార్మిక చట్టాల అమలు కోసం ఈ నెల 16న తలపెట్టిన సమ్మెకు అంగన్‌వాడీ కార్యకర్తలు మద్దతు తెలుపుతూ స్థానిక సీడీపీఓ కార్యాలయంలో యూడీసీకి నోటీసుల అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు ప్రేమ కుమారి మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఐక్యం గా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు

## జాంబవ కుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్**

జాంబవ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అప్పం కిషన్, జాంబవ కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మచ్చ భద్రయ్య, ముఖ్య కార్యదర్శి కోడేపాక శంకర్, ఉపాధ్యక్షులు కలువాల రాజమౌళి, ఆరెల్లి రాజం,గూడేల్లి ఐలయ్య బండారి మధు, సహాయ కార్యదర్శులు పుల్ల మహేష్, గసికంటి కుమార్, సంఘం సలహాదారులు కన్నెపల్లి శంకర్ జనగాం పోశం, సారయ్య , కుమారస్వామి కోశాధికారి పి. తిరుపతి తదితరులు ఉన్నారు.



# నేడు ఘనంగా గుడి మెలిగే పండుగ

- జాతర ఘట్టం ప్రారంభం..
- సిద్ధమవుతున్న పూజారులు

**నవతెలంగాణ- తాడ్వాయి**

మేడారం, కన్నెపల్లి గ్రామాలలో పూజారులు బుధవారం గుడి మెలిగే పండుగ ఘనంగా నిర్వహించనున్నారు. మహా జాతరకు రెండు వారాల ముందు ఈ గుడి మెలిగే పండుగను చేస్తారు. పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు అత్యంత నియమ నిష్ఠలతో డోలు వాయిద్యాల



నడుమ నిర్వహిస్తారు. పూజారులు వారి ఇండ్లను శుద్ధి చేసుకుని, అటవీ ప్రాంతానికి వెళ్లి గుట్ట గడ్డిని సేకరించి గుడిపై కప్పుతారు. అనంతరం గుడిలోని వనదేవతను రంగురంగుల ముగ్గులు వేసి అందంగా అలంకరిస్తారు. గుడి మెలిగే పండగతో వనదేవతల మహా జాతర ప్రారంభమైనట్లు పూజారులు భావిస్తారు. అప్పటినుంచి పూజారులు అత్యంత నియమనిష్ఠలు పాటిస్తారు. మళ్లి వారం 14 తారీకు నాడు వచ్చే బుధవారం రోజున మండే మెలిగే పండుగను నిర్వహిస్తారు. దీంతో జాతర ఘట్టం ప్రారంభం అవుతుంది. మేడారం జాతర ఉత్సవాలు ఊపందుకున్నాయి. మళ్లీ వచ్చే మూడవ బుధవారం 21 తారీకు నా జాతర ప్రారంభం కానుంది.

# మేడారం ఆలయ కమీటీ అధ్యక్షుడిగా అర్రెం లచ్చు పటేల్ ?

**నవతెలంగాణ -తాడ్వాయి**

ఆసియా ఖండంలోనే అతి పెద్ద ఆదివాసి గిరిజన జాతరైన మేడారం మహా జాతరకు ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ములుగు జిల్లా తాడ్వాయి మండ లంలోని కొండపర్తి గ్రామానికి చెందిన ఆదివాసి ముద్దుబిడ్డ అర్రెం లచ్చు పటేల్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించినట్లు తెలిసింది. దాదాపుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాంగ్రెస్ పార్టీకి, పేద ప్రజలకు, ఆదివాసి సమాజాన్ని కూడా ఎన్నో సేవ లందించారు. అతని సేవలను గుర్తించి ఆయనకు కాంగ్రెస్



ప్రభుత్వం గుర్తించి ఉత్సవ కమిటీ చైర్మన్ గా దాదాపు ఖరారు చేసినట్లు తెలిసింది. దాదాపుగా జిల్లా స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నేతల్లో వివిధ శాఖ అధికారులు కూడా చర్చించుకుంటున్నారు. తొంద రగా ఈ రెండు రోజుల్లో మేడారం ఉత్సవ కమిటీ చైర్మన్‌గా, డైరెక్టర్లు కూడా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ సీతక్క, దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయనట్టు సమాచారం.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**నవతెలంగాణ-చిట్యాల**

మారుమూల ప్రాంత గ్రామాల అభివద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండలంలోని దూదిపల్లి, ఒడితల, పాసిగడ్డతండా, కొత్తపేట, బాసింగ్‌పల్లె, కుమ్మరిపల్లి, చల్లగరిగా, చిట్యాల, చింతకుంట రామయ్యపల్లి, గ్రామాలలో ఎంఎస్‌ఆర్‌ఈజీఎస్ కింద మంజూరైన రూ.2కోట్ల5లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. గోపాలపురం గ్రామంలో నూతనంగా డీఎంఎస్‌టి కింద మంజూరైన జీపి భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల కోసం, మారుమూల ప్రాం



తం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. అనంతరం చిట్యాల మండల కేంద్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండ్ నిరుపయోగంగా ఉందని స్థానిక కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి బస్టాండ్ పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే బస్టాండ్ సందర్శించి త్వరలో బస్‌స్టేషన్ ఆధునీకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైతే ఎమ్మెల్యే తన సొంత నిధుల నుండి నిధులు విడుదల చేసి బస్టాండ్ ఆవరణలో సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుమన్, ఎంపీడీవో రామయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, కామెడీ రత్నాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఓరం సమ్మయ్య టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ జిల్లా నాయకులు, దొడ్డి కిష్టయ్య, గుమ్మడి సత్యనారాయణ చిలుకల రాజకమురు బుర్ర శ్రీనివాస్, సాంబశివుడు క్యతం మార్కండేయ బుర్ర కరుణాకర్ శనిగరం మొగిలి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లు, భూములకు పరిహారం, ప్యాకేజీ ఇప్పించాలి

- మంత్రి దుద్దిళ్లకు తాడిచెర్ల భూ నిర్వాసితుల వినతి

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

తాడిచెర్ల కాపురం బ్లాక్-1 ఓసీపీకి 500 మీటర్ల డేంజర్ జోన్‌లో ఉన్న సుమారుగా 2,800 ఇండ్లకు, భూములకు నష్టపరిహారం, ఆర్‌అండ్ఆర్ ప్యాకేజీ, సురక్షితమైన ప్రాంతంలో పునరావాసం ఏర్పాటు చేయించాలని తాడిచెర్ల భూ నిర్వాసితులు కోరారు. మంగళవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వినతిపత్రాన్ని అందజేసి వారు మాట్లాడారు. ఓసీపీకి డేంజర్ జోన్‌లో ఉన్న ఇండ్లకు టీఎస్ జెన్కో కంపెనీ ఇంటి నెంబర్లు కేటాయించి, 14-12-



2022న పలు దినపత్రికల్లో ప్లినిమరి నోటిఫికేషన్ ఇచ్చిందని అన్నారు. దీని కాలపరిమిది 12 నెలలు మాత్రమే అయినా రెండు నెలల కాలపరిమితి ఉండగానే సంబంధించిన జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా డబ్బులు వేయలేదని చెప్పినట్టు తెలిపారు. తాడిచెర్ల ఓసీపీలో బాంబుల బ్లాస్టింగ్‌లతో ఇండ్లు నేలమట్టమై, ఇంటి గోడలు పగుళ్ల తెలుతున్నాయని, రసాయన విషపు వాయువుతో ప్రజలకు ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె జబ్బులు తదితర వ్యాధుల బారిన పడి చనిపోతున్నారని వాపో యారు. గత ప్రభుత్వంలో తమకు జరిగిన అన్యా యాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్వాసితుల సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భూనిర్వాసితులు కేశారపు చెంద్రయ్య, ఇందారపు చెంద్రయ్య, దన్నపనేని అశోక్‌రావు, బొబ్బిలి రాజు, వొన్న తిరుపతి రావు,ఇందారపు ప్రభాకర్, బూడిద చెంద్రయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విధులు పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**నవతెలంగాణ-భూపాలపల్లి**

గ్రామ పంచాయతీ విధులను ప్రత్యేక అధికా రులు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక అధికారులతో గ్రామపం చాయతీ విధులు, నూతన పంచాయతీరాజ్ చట్టం, ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహణ, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... పంచాయతీ నిధుల వినియోగం, బిల్లుల చెల్లింపు అభివృద్ధి పనులు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని



సూచించారు. నూతన పంచాయతీ రాజ్ చట్టం విధి విధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఫిబ్రవరి 7 నుంచి ఫిబ్రవరి 15 వరకు జిల్లాలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, 15న ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేసి మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం కల్పించాలని అన్నారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహణ ఫోటోలు తీసి జిల్లా స్థాయిలో నిర్వహించే ఫోటో ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించాలని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానిస్తారని అన్నారు. డీపీఓ ఆశాలత, జెడ్పీ సీఈవో విజయలక్ష్మి ,డీఆర్డీఓ పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం | ఫిబ్రవరి 07, 2024 | www.navatelangana.com

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ప్రిన్సిపాల్ వినతి

**నవతెలంగాణ-మహదేవపూర్**

మహదేవ్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శాసన సభ వ్యవహారల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల కాంపౌండ్, కళాశాల భవనం సమస్యలు వివరిం చారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాజు, పర్శురాములు, తదితరులు పాల్గొన్నారు.



# ఈసారైనా సఖ్యత కుదిరేనా ?

- **నేడు పీసా గ్రామ సభ**

**నవతెలంగాణ- వెంకటాపురం**

ఇసుక ర్యాంపుల నిర్వహణకు సొసైటీ ఏర్పాట్లలో డీసీఓ అధికారుల అత్యుత్సాహం కారణంగా, ఇసుక బినామీలు ఏజెన్సీ గ్రామాల్లో ఐక్యంగా ఉన్న సొసైటీలను విచ్ఛిన్నం చేస్తున్నాయి. ఇప్పటికే సొసైటీలను విడగొట్టి వర్గాలుగా విడిపోయి గొడవలు పడే పరిస్థితి నెలకొంది. గమనించిన భద్రాచలం ఐటీడీఏ పీఓ గతంలో నిర్వహించిన కొన్ని గ్రామసభలను వాయిదా వేశారు. గత సంవత్సరం డిసెంబర్ 22న మండల పరిధిలోని రామచంద్రపురం పంచా యతీలో ఉన్న అంకన్న గూడెం, పూజారిగూడెం గ్రామ సమీపంలోని గోదావరిలో ఇసుక ర్యాంపుల నిర్వహణకు గ్రామ సభలు నిర్వహించారు. భద్రాచలం ఐటిడిఏ పిఓ ప్రతిక్ జైన్, అప్పటి ములుగు ఎస్పి గౌస్ ఆలం, ఏటూర్‌నాగారం ఏఎస్పీ సంకీర్త్‌లు హాజర య్యారు. అయితే ఇసుకరాంపుల నిర్వహణకు రెండు సొసైటీల సభ్యులు పోటీపడగా భద్రాచలం ఐటీడీఏ పిఓ ఇసుకర్యాంపుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని సంబంధిత గిరిజనులకు లబ్ధి పొందేలా ఉండాలన్నారు. ఇసుక ర్యాం పుల నిర్వహణను గ్రామంలో ఉన్న గిరిజనలంతా సఖ్యతతో ఒకే సొసైటీగా ఏర్పడితేనే గ్రామసభ ఏర్పాటు జరుగుతుందన్నారు. గ్రామంలోని గిరిజనుల మధ్య సఖ్యత కుదరకపో వడంతో గ్రామసభలను రద్దు చేస్తున్నట్లు తీర్మానం చేశారు. గ్రామాల్లో ఉన్న గిరిజనుల అందరిని సర్వే చేసి అర్హులైన గిరిజనులందరినీ ఒకే సొసైటీగా ఏర్పాటు చేసేందుకు అధికారులు గ్రామాల్లో పర్యటించి గిరిజనుల మధ్య సఖ్యత కుదిర్చి ఒకే సొసైటీని ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో రామ చంద్రపురం పంచాయతీలోని అంకన్న గూడెం, పూజారి గూడెం సమీపంలోని గోదావరిలో ఇసుక ర్యాంపుల నిర్వహ ణకు బుధవారం భద్రాచలం ఐటీడీఏ పీఓ ఆదేశాల మేరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బాబు మంగళ వారం ప్రకటనలో పేర్కొన్నారు. కాగా ఈ ఇసుక ర్యాంపుల నిర్వహణలో సొసైటీల ఎంపిక భద్రాచలం ఐటీడీఏ పిఓ ఆదేశాలు అమలు చేస్తారా ? గ్రామాల్లో రెండుగా ఉన్న సొసైటీలను అధికారులు సమన్వయపర్చి ఒక్కటి చేస్తారా ? లేక గతంలో మాదిరిగా రెండు,మూడు సొసైటీలు పోటీలో ఉంటే.. ఇసుక బినామీల మెప్పు కొరకు చేతులెత్తే పద్ధతి ద్వారా ఎంపిక చేస్తారా ? అనే విమర్శలొస్తున్నాయి.





## సీపీఐ సుభాష్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

- **నూతన శాఖ కార్యదర్శిగా సంగెం రాజయ్య**

**నవతెలంగాణ-భూపాలపల్లి**

భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని సీపీఐ సుభాష్ కాలనీశాఖ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొరిమి సుగుణ తెలిపారు. మంగళవారం సుభాష్ కాలనీలో జరిగిన సమావేశానికి సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పర్వతాలు, బొజ్జపల్లి చెంద్రయ్య, శాఖ కార్యదర్శిగా సంగెం రాజయ్య, సహాయ కార్యదర్శులుగా మారపల్లి సారయ్య, కత్తి వినయ్, కార్యవర్గ సభ్యులుగా జానీ, మిడిదొడ్డి పద్మ, బిక్షపతి, దూస సుగుణ, కంచె ఐలయ్య, కత్తి అజయ్, రేవతి, చంద్రయ్య, రాజేందర్, విజయ్, సురేందర్, బాలరాజు, సంపత్ లను సుభాష్ కాలనీశాఖ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు : ఎస్సై

**నవతెలంగాణ-టేకుమట్ల**

మద్యం తాగి వాహనాలు నడిపినట్లయితే జైలుకు వెళ్లడం తప్పదని స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని ద్వారక పేట గ్రామ శివారులో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహన పత్రాలు సక్రమంగా లేని వాహనదారులకు జరిమానా విధించారు. తప్పని సరిగా వాహనానికి సంబంధించిన కాగితాలు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాల సముదాయాలకు వేలం

**నవతెలంగాణ-మొగుళ్ళపల్లి**

మండలంలోని ముల్కలపల్లి, మొగుళ్ళపల్లి రెండు గ్రామాల మధ్య జరిగే మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ఏర్పాటు చేసే దుకాణాల సముదాయాలకు జాతర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల11న వేలం నిర్వహిస్తున్నట్టు కమిటీ అధ్యక్షుడు బుర్ర సదయ్య ప్రకటనలో తెలిపారు. జాతరలో బెల్లం, కొబ్బరికాయల విక్రయం, కొబ్బరికాయ చీటీలు, కోళ్లను అమ్ము కొనుటకు, తదితర దుకాణాల సముదాయాలకు నిర్వహించు బహిరంగ వేలం లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అంబులెన్స్ వినియోగంపై అవగాహన

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

మండలంలోని ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలకు పుట్టిన బిడ్డ నుంచి 3 సంవత్సరాల పిల్లలకు 108ను ఎలా వినియోగించుకోవాలనే అంశంపై మంగళవారం అజంనగర్, తాడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవగాహన కల్పించారు. 108 నియానటల్ అంబులెన్స్ సేవల గురించి వివరించారు. 108, 102 సేవలు, ఏప్ హెచ్‌ఎస్ సేవలు ఉపయోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ సతీష్, పైలట్ రాజ్ కుమార్, మెడికల్ ఆఫీసర్స్,ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## 11న రమాబాయి అంబేద్కర్ జయంతి

**మాజీ సర్పంచ్‌ల సన్మానోత్సవం : ఏఈడబ్ల్యూఎస్**

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

బారత రాజ్యాంగ నిర్మాత, బారత రత్న డా.బాబా సాహెబ్ అంబెద్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని అల్‌ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 (ఏఈడబ్ల్యుఎస్) జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 11న ఆదివారం మల్హర్ మండలంలోని కొయ్యూర్ కమ్యూనిటీ హాల్లో రమాబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆల్ ఎంప్లాయిస్ సొసైటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్, కాళేశ్వరం జోనల్ యూత్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ తెలిపారు. మంగళవారం మండలంలోని రుద్రారం జిల్లా పరిషత్,ఎడ్లపల్లిలోని ఆదర్శ పాఠశాలలో జయంతి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక మంలో ఉపాధ్యక్షుడు బండి సుధాకర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మంత్రి శ్రీధర్‌బాబుకు ఆహ్వానం..**

మాత రమాబాయి అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబును మంగళవారం కాళేశ్వరం జోనల్ ఏవైయు అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్,ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ జయంతి ఆహ్వాన కరపత్రాన్ని అందజేశారు. దుద్దిళ్ల సానుకూలంగా స్పందించి హాజరయ్యేలా చూస్తానని చెప్పినట్టు వారు తెలిపారు.

## ఏవైయూ సొసైటీ కాళేశ్వరం జోనల్ కార్యదర్శిగా పీక కిరణ్

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 కాళేశ్వరం జోనల్ ఐదు జిల్లాల యువశక్తి అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడుగా బండి సుధాకర్ సూచన మేరకు ఏవైయు కాళేశ్వరం జోనల్ కార్యదర్శిగా పీక కిరణ్ ఏకగ్రీవంగా నియమించినట్టు ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక,రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్ తెలిపారు. మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. తమపై నమ్మకంతో పదవి అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్, కుమార్ యాదవ్, బండి సుధాకర్‌కు కిరణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రికి గోపాల మిత్రల వినతి

**నవతెలంగాణ-మహదేవపూర్**

తెలంగాణ రాష్ట్ర గోపాల మిత్రలకు పే-స్కెల్ వర్తింపజేసీ శాశ్వత ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని కోరుతూ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు గోపాల మిత్రలు సోమవారం రాత్రి వినతి పత్రం ఇచ్చారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా కార్యదర్శి గుండాల రాజబాబు, తదితరులు ఉన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న యువకుడు మృతి

**నవతెలంగాణ -మహాముత్తారం**

మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్న యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని మహబూబ్‌పల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. మహాముత్తారం మండలం మహబూబ్‌పల్లి గ్రామానికి చెందిన తోట రాజేందర్(32) పలు కారణాలతో మనస్థాపం చెంది గత సోమవారం పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడి తండ్రి తోట చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.



## మంత్రికి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వినతి

**నవతెలంగాణ-మహాదేవపూర్**

పలిమెల మండల పర్యటనకు మంగళవారం వచ్చిన ఐటీ, పరిశ్రమలశాఖ, శాసన సభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాలీ నర్సయ్య మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలు విన్నవించి పరిష్కరించాలని కోరారు. కాగా మంత్రి సానుకూలంగా స్పందించారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సదశివ్, పిన్నయ్య, పోచయ్య, నాన్ టీచంగ్ సిబ్బంది లక్ష్మణ్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురం అంబేద్కర్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రాజ్‌కుమార్

**నవతెలంగాణ-గణపురం**

మండలంలోని సీతారాంపురం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గణపురం మండలం అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఈర్ల రాజకుమార్, ఉపాధ్యక్షులుగా మేడిమల్ల శివకుమార్ ప్రధాన కార్యదర్శిగా ఇనుముల రాజు, కార్యదర్శిగా గంధం రాజు, సహాయకార్యదర్శిగా పున్నం, కోశాధికారిగా సాంబరాజు, దేవేందర్, ప్రచార కార్యదర్శిగా పసుల రంజిత్‌ను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు శనిగరపురాజేందర్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధనకు ఎస్సీ, ఎస్టీ, బీసీ బహుజన వర్గాలు కృషి చేయాలన్నారు. రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ హక్కులు కల్పించారని అన్నారు. మాజీ సర్పంచ్ రామంచ భద్రయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు మంద రాజు, భద్రయ్య, ప్రదీప్ సింగ్, బండారి ఉపేందర్, నక్క కుమార్, రామచ భద్రయ్య, కుమ్మరి రవి, సోముల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టుకార్డు ఉద్యమం

**నవతెలంగాణ-వెంకటాపురం**

ధరణి పోర్టల్ వల్ల ఆదివాసీలకు అన్యాయం జరిగిందని పోర్టల్ రద్దు చేయాలని కోరుతూ మంగళవారం గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో లక్ష పోస్టు కార్డులు ప్రజాభవన్‌కు పోస్టు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వలసలుగా గిరిజనేతరులు వస్తూ గిరిజనులు ఏండ్లతరబడి సాగు చేసుకున్న భూములను కొల్లగొడుతున్నారని ఆరోపించారు. అధికారులను డబ్బులతో మభ్య పెడుతూ ధరణి పోర్టల్‌లో నమోదు చేసుకుని పట్టాదారు పాసుపుస్తకాలు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధనకార్యదర్శి కణితి వెంకట కృష్ణ, జిల్లా కార్య నిర్వాహక అధ్యకులు పూనెం ప్రతాప్ పూనెం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తుల గ్రామ బహిష్కరణ హేయం

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్**

**నవతెలంగాణ-మహదేవపూర్**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలోని ఆత్మనగర్ ఆత్మకూరు గ్రామాలకు చెందిన సుమారు 100 గౌడ కుటుంబాలను గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సాంఘిక బహిష్క రణ విధించడం అనాగరిక చర్య అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. సుమారు 20 సంవత్సరాల క్రితం ఆత్మకూరు శివారులో 22 ఎకరాల భూమిని గీత కార్మిక సంఘం తరఫున గౌడ కులస్తులు కొనుగోలు చేసి ఆత్మకూరు ఆత్మ నగర్ గీత పారిశ్రామిక సంఘం పేరున రిజిస్ట్రేషన్ చేయించారని అన్నారు. ప్రస్తుతం తమ వృత్తి పని కోసం ఆ భూమిని ఉపయోగించుకునేందుకు నిర్ణయించుకున్నారని అన్నారు. విషయం తెలుసుకున్న విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు సమావేశమై ఈ భూమిని గ్రామ అవసరాలకు ఇవ్వాలని ఆదేశించారని, అందుకు వీడిసి సభ్యులు విధించిన గడువు పూర్తైందన్నారు. దీంతో గౌడ కులస్తులను సాంఘిక బహిష్కరణ చేస్తూ ఆదివారం తీర్మానం చేశారని అన్నారు. గ్రామంలో ఎవరైనా ఆంక్షలు ధిక్కరిస్తే రూ.50 వేల జరిమానా విధిస్తామనడం హేయమ న్నారు. విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులపై కేసు నమోదు చేసి శిక్షించాలన్నారు. గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామస్తులందరికీ కౌన్సెలింగ్ ఇవ్వాలని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

## మాజీ సర్పంచ్ పాలకవర్గానికి సన్మానం

**నవతెలంగాణ-మహదేవపపూర్**



సర్పంచ్‌ల పదివి కాలం ముగిసిన నేపథ్యంలో మండల పరిధిలోని బొమ్మా పూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఓడేటి పద్మారవిందర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులతో కలిసి గ్రామస్తులు, యువకులు సోమవారం రాత్రి గ్రామ పంచాయతీ ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం వారిని సన్మానించారు. పదవి కాలంలో చేసిన సేవలను కొనియాడారు. పదవి కాలం ముగిసిందే తప్ప సేవకు కాదని మాజీ సర్పంచ్ పద్మా రవిందర్ రెడ్డి అన్నారు. ఐదేండ్ల పదవిలో గ్రామా భివృద్ధిలో పాలకవర్గం, ప్రజలు అందించిన సహకారం మరువలేమన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక మంలో మాజీ ఉపసర్పంచ్ శ్రీలత తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు రక్షణ కల్పించాలి : మిషన్‌శక్తి ఇన్‌చార్జి కోఆర్డినేటర్

**నవతెలంగాణ-చిట్యాల**



ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని మిషన్ శక్తి ఇంచార్జీ కో ఆర్డినేటర్ జి అనూష బాలల పరిరక్షణ అధికారి రాజ కొమురయ్య అన్నారు. మంగళవారం మండలంలోని నైన్‌పాక గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో జిల్లా సంక్షేమ అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో అనూష మాట్లాడారు. బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతపై ప్రజలకు అవగాహనను పెంపొం దించి, బాలికలకు చట్టపరమైన హక్కులను, నాణ్యమైన విద్య, వైద్యం, పోషకాహారాన్ని అందేలా చూడాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండకుండా అమ్మాయిలకు, 21 సంవత్సరాలు అబ్బాయిలకు నిండకుండా వివాహం చేయకూడదన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఈ సందర్భంగా బాలల సంరక్షణ అధికారి రాజ కొమురయ్య మాట్లాడుతూ జిల్లాలో బాలల హక్కులకు భంగం వాటిళ్లకుండా జిల్లా బాలల పరిరక్షణ విభాగం కృషి చేస్తుందని అన్నారు. బాలలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా 1098కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాలల సమస్యలు సంబంధిత చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద ఆధ్వర్యంలో బాలలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ హెచ్‌ఎం ఊర్మిళ రెడ్డి, మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ బి మమత, అకౌంటెంట్ సురేష్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు కరుణ, సుజాత, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## అంబటిపల్లి గ్రామంలో భారీగా గుడుంబా పట్టివేత

**నవతెలంగాణ-మహాదేవపూర్**



మండల పరిధి అంబటిపల్లి గ్రామానికి చెందిన వానిల్ల లక్ష్మి, గుజ్జుల నీలమ్మ ఇండ్లలో అక్రమంగా నిషేధిత గుడుంబా నిల్వ చేసి విక్రయిస్తున్నారు. పక్కా సమాచారం మేరకు ఎస్ఐ ప్రసాద్ తన సిబ్బంది ధనుంజయ్, కిషన్, తిరుపతితో కలిసి సదరు ఇండ్లలో మంగళవారం సోదాలు చేశారు. కాగా 170 లీటర్ల గుడుంబా లభ్యం కాగా స్వాధీనం చేసుకుని ఇరువురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. ప్రభుత్వ నిషేధిత గుడుంబా అమ్మకాలు పునరావృతమైతే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని ఎస్సై హెచ్చరించారు. మత్తు పదార్థాల సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలన్నారు.

## పీవీ నరసింహారావుకు భరత రత్న ఇవ్వాలి

**నవతెలంగాణ -మహాముత్తారం**



మాజీ ప్రధాని పివి నరసింహారావుకు భారత రత్న ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ యువజన, రాష్ట్ర నేతకానీ యువజన నాయకుడు రాజబాబు నేత ప్రకటనలో కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంథనిలో నియోజకవర్గం నుండి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి మంత్రి గా, ముఖ్య మంత్రి గా దేశ ప్రధానిగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాల నుండి ప్రధానిగా ఎన్నికై చరిత్ర సృష్టించారని కొనియాడారు. నూతన ఆర్థిక సంస్కరణలకు పునాదులు వేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఐటి, ఎలక్ట్రానిక్, పరిశ్రమల స్థాపనకు పెద్ద పీఠ వేసి యువతని ఉగ్ర వాదం నుండి ఉపాధి వైపు మళ్లించారని అన్నారు. బాహుబషా కోవిధుడు పీవీకి కేంద్రప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని కోరారు.

## వింత వ్యాధితో... బాలిక మృతి

**నవతెలంగాణ -తాడ్వాయి**



మండలంలోని బంధాల గ్రామపం చాయతీకి చెందిన ఆగబోయిన సంధ్య(15) కొన్నేండ్లుగా వింత వ్యాధితో బాధపడుతుండేది. విషయం తెలుసుకున్న జిల్లా వైద్యాధికారి, మండలం ప్రత్యేక అధికారి ప్రత్యేక కృషితో ములుగు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం పొందింది. మెరుగైన వైద్యం కోసం ఎంజీఎంకు తరలించారు. అక్కడ కొన్ని రోజులు వైద్యం పొందింది. ప్రభుత్వ ఆస్పత్రిలో తల్లి బంధువులు ఉండలేక వైద్యులకు చెప్పకుండానే డిశ్చార్జి చేయకుండానే ఇంటికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో అనారోగ్యంతో ఉన్న ఆగబోయిన సంధ్య మంగళవారం మృతి చెందింది. దీంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## ఎదురెదురుగా ఢీకొన్న బైక్‌లు

**ముగ్గురికి గాయాలు**

**నవతెలంగాణ-వెంకటాపురం**



రెడు బైక్‌లు ఢీకొని ముగ్గురుకి గాయాలైన సంఘటన మండల కేంద్రం లోని సబ్ స్టేషన్ ఎదుట వాజేడు ప్రధాన రహదారి పై మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటాపురం మండలం ఏడ్జర్లపెల్లి గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు వినయ్, మనోజ్ స్కూటిపై ట్యూషన్‌కు వెళ్లారు. తిరిగి ఇంటికెళ్తుండగా మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఎదుట వెంకటాపురానికి చెందిన లక్ష్మణ్ బైక్ వస్తుండగా ఎదురెదురు ఢీకొన్నారు. ఈ ఘటనలో విద్యార్థులకు స్వల్పగాయాలయ్యాయి. లక్ష్మణ్‌కు తీవ్ర గాయాలు కాగా ఏటూర్‌నాగారం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్టు స్థానికులు తెలిపారు.

## 'న్యాయ సేవాధికార సంస్థ సేవలు వినియోగించుకోవాలి'

**నవతెలంగాణ-గణపురం**



న్యాయ సేవాధికార సంస్థ సేవలు వినియోగించుకోవాలని డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ప్రియాంక అన్నారు. మంగళవారం మండల పరిధి చెల్పూరు చౌరస్తాలో భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజలందరికీ ఉచిత, సత్వర, సమాన న్యాయం అందించడమే న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యం అన్నారు. న్యాయ సహాయం కోసం ప్రజలు జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రయాణికులు, గ్రామస్థులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ప్రసాద్ మానవతా దృక్పథం..

**నవతెలంగాణ-మహాదేవపూర్**



పలిమెల మండలంలో మంగళవారం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పల్లెనిద్ర కార్యక్రమం ముగించుకొని కాటారం వెళ్తుండగా మార్గ మధ్యలో మహదేవపూర్ హైవేపై బెగ్లూరు గ్రామానికి చెందిన బాధితులు శివ ఆంజనేయులు తన భార్యా పిల్లలతో ఆక్సిడెంట్‌కు గురై రోడ్డు పక్కన ఉండటాన్ని గమనించారు. వెంటనే తన కాన్వాయ్‌ను ఆపి వారిని పరామర్శించారు. డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సిఐ రంజిత్‌రావు సూచనల మేరకు ఎస్సై ప్రసాద్ వారిని తన వాహనంలో ఎక్కించుకొని కాటారం సురేష్ హాస్పిటల్‌లో చేర్పించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు, కాగా సదరు ఎస్సైని పలువురు ప్రశంసించారు.

## ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**నవతెలంగాణ-నర్సంపేట**

పెండింగ్‌లోని స్కాలర్షిప్, రీయాంబర్స్ మెంట్ లను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో బీ.మోహన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో హకీమ్ నవీద్ పాల్గొని మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరం మరి కొన్నిరోజుల్లో ముగుస్తుందన్నారు. ఇప్పటి వరకు కేవలం 20శాతం మాత్రమే నిధులు విడుదల కాలేద న్నారు. దాదాపు రూ.4వేల కోట్ల స్కాలర్షిప్‌లు, ఫీజు రియంబర్స్మెంట్ నిధులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, రీయాంబర్స్ మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేయాల్సి వస్తుందనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బీ జిల్లా నాయకులు మోహన్ నాయక్, పవన్ కళ్యాణ్, ప్రవీణ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మనోవేదనతో విద్యార్థి మృతి

**నవతెలంగాణ-పరకాల**



మనోవేదనతో విద్యార్థి మృతి చెందిన సంఘటన మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం పట్టణంలోని శారద గురుకుల పాఠశాలలో ఊరుగొండ కార్తికేయ టెన్త్ క్లాస్ చదువుతున్నాడు. సోమవారం పట్టణంలోని భూపాలపల్లి రోడ్డు శ్రీశైలం మిల్లు సమీపంలో తాత బిక్షపతి కిరాయి ఉంటున్న ఇంటి నుండి పాఠశాలకు వెళ్లి ప్రీ ఫైనల్ పరీక్ష రాసి తిరిగి తాత ఇంటికే వచ్చాడని, మంగళవారం పాఠశాలకు వెళ్లకుండా తండ్రి రాజేందర్ దగ్గరికి వెళ్లడంతో అక్కడ ఏం జరిగిందో తెలియదు మధ్యాహ్నం తాతమ్మలు బిక్షపతి ,సుగుణాలు ఇంటి వద్ద లేకపోవడంతో మనోవేదనతో బాధపడుతూ ఇంట్లో ఫ్యాన్ కు ఉరేసుకోవడంతో చూసిన స్థానికులు వెంటనే కొన ఊపిరితో ఉన్నాడని భావించి ప్రభుత్వ సివిల్ ఆస్పత్రికి తీసుకురాగా వైద్యులు మతి చెందారని తెలపడంతో స్థానికులు తల్లిదండ్రులకు సమాచారం అందజేసినట్లు స్థానికులు తెలిపారు.

# బాల్క సుమన్ వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్







**నవతెలంగాణ-భీమదేవరపల్లి**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ దిష్టి బొమ్మను మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద మంగళవారం కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్క సుమన్ తన స్థాయిని మరిచి సీఎంను ధూషించడం సరికాదన్నారు. బాల్క సుమన్ రాష్ట్రంలో ఎక్కడ తిరిగిన కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకోవడానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఊస కోయిల ప్రకాష్, చంద్రశేఖర్ గుప్త, చిదురాల స్వరూప , మాడుగుల గోపి, శ్రీరామోజు సమ్మయ్య, పొన్నాల మురళి, మీస మహేష్, మండల మహేందర్, ఆనందం, సంపత్, పూర్ణచందర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

**పర్వతగిరి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్ జర జాగ్రత్త మేము కదం తొక్కి లేసే వరకు చూసుకోకు అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ హెచ్చరించారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పై అసభ్య పదజాలాలు పలికిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై తీవ్రంగా మండిపడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలమైన మేము ఏకమై కదం తొక్కి లేసే వరకు జర చూసుకోకు, నోరు అదుపులో పెట్టి మాట్లాడు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావత్తమైతే నాలుక కోస్తాం జాగ్రత్త బిడ్డా అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, నాయకులు చలపతిరావు, దండేపల్లి సైదులు, బోట్ల కనకరాజు, స్కైలాబ్ బాబు, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరకుడు రవీందర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ భాస్కర్, రాపోలు రవీందర్, అన్నారం షరీఫ్, పెద్ద తండా బూత్ కన్వీనర్ మోహన్ నాయక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### బాల్క సుమన్ దిష్టి బొమ్మ దగ్ధం

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోడిపాక గణేష్ కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ దిష్టి బొమ్మను వరంగల్ కాంగ్రెస్ భవన్ ముందు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వరంగల్ సిటీ మాజీ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్‌రావు, వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్ మంగళవారం పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ మరియు కోడ పాక గణేష్ కుమార్ మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి ప్రతిపక్షంలో సరిగా పనిచేయాలని లేనిపక్షంలో ఏ ఒక్క బీ ఆర్ ఎస్ నాయకున్నీ తెలంగాణలో తిరగనివ్వమని హెచ్చరించారు. ప్రజల మన్ననలు పొందిన కాంగ్రెస్ పార్టీని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మీరు ఏమి చేయలేరని, బీ ఆర్ ఎస్ వాళ్ళు ఓటమిని జీర్ణించుకోలేక పోతున్నారని, పిచ్చిపట్టినట్టుగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. వెంటనే ఈ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో యువజన కాంగ్రెస్ ముందుండి కొట్లాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్ గౌడ్ ,కేదారి భారత్వాజ్,వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సింగపురం తరుణ్,5వ డివిజన్ యూత్ అధ్యక్షుడు రెవెళ్లి రాకేష్,శక్తి సూపర్ షీ వరంగల్ కోఆర్డినేటర్ గోవిందు శ్వేత,కాంగ్రెస్ నాయకులు కందికొండ రాజు,వై భాస్కర్, పెనాల సదానందం, పుట్ట మహేందర్, సందీప్, యాదగిరి, లల్లు, ఆఫ్రోజ్, సాయి రాజ్, సాయి కుమార్ చరణ్, గోకుల్, యశ్వంత్, సన్నీ, అఖిల్, పున్నం, బబ్బి, కుశల్ తదితరులు పాల్గొన్నారు.

**శాయంపేట :** బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సుమన్ తన స్థాయిని మించి సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరించడం సిగ్గుచేటనీ అన్నారు. కష్ణ ప్రాజెక్టుపై గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఒప్పందాలపై ప్రశ్నిస్తే తమ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రిని అనుచిత వ్యాఖ్యలతో ఎదురు దాడి చేయడం అమానుష చర్యగా అభివర్ణించారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు పునరావతం అయితే యూత్ కాంగ్రెస్ నాయకులు తరిమి కొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదు నాగరాజు, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, సర్పంచ్ కందకట్ల రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుకుమార్, సతీష్, నాయకులు చిందం రవి, రమేష్, కట్టయ్య, రఫీ, రాజేందర్, రవిపాల్, రాజు, మార్కండేయ, చిరంజీవి, కుమారస్వామి పాల్గొన్నారు.

**కాజీపేట :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడానికి ఖండిస్తూ, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు, 64 వ డివిజన్ కాంగ్రెస్ కాంటెస్ట్ కార్పొరేటర్ బైరి లింగమూర్తి ఆధ్వర్యంలో మడికొండ చౌరస్తానందు మంగళవారం బాల్క సుమన్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండించడం జరుగుతుందని వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు కుర్ల మోహన్, కాంటెస్ట్ కార్పోరేటర్ వసుకుల శంకర్, కొత్త కష్టారెడ్డి, పైడిపాల రఘు, చందర్, వేణు, దువ్వ విజయ్, లక్ష్మీనారాయణ, యాకయ్య, కష్ణ, కుమారస్వామి, మధు, బిక్షపతి, శీను, అజ్జి, రఘు తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు :** సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను ఆత్మకూర్ మండల కేంద్రంలో జాతీయ రహదారి పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ మీడియా తో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మతి చెడి, బలుపు తో మాట్లాడుతున్నారని, బిఆర్ఎస్ నాయకులకు అధికారం లేకపోవడం తో అసహనం లో ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు సిఎం, మంత్రుల ,నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే మా కార్యకర్తలే రోడ్డుపై ఉరకిచ్చి కొడతారని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్. మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు రేవూరి జయపాల్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి లు వెల్దే వెంకటేశ్వర్లు, గుండబోయిన శ్యామ్, కార్యదర్శులు మతూర్తి రవి, తాళ్ల కిరణ్, ఉపాధ్యక్షులు బుర రాజేందర్, చిదిరాల శ్రీనివాసరెడ్డి, కుక్కల రఘు. వడ్డేపల్లి ప్రసాద్, ప్రచార కార్యదర్శి అంజలి రమేష్ , ఒబీసీఎల్ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు,మాజీ సర్పంచ్ నగెల్లి సమేల్, సీనియర్ నాయకులు కోల రమేష్, జిన్నా వెంకన్న, చౌల్లపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ధర్మేందర్ హౌజుబుజుర్గు పార్టీ అధ్యక్షులు ఖాసిం గ్రామ అధ్యక్షులు రాజు,ఎండి షరీఫ్ మత్స్యశక చైర్మన్ భయ్యా తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**దామెర :** చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను దామెర మండల కేంద్రంలో దహనం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆయన చిత్రపటానికి చెప్పుల దండను వేసి దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డికి వెంటనే క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలే పాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దురిశెట్టి బిక్షపతి' నాగేశ్వరరావు ,పోచయ్య, కట్టయ్య, దండు విజేందర్, నల్ల సుధాకర్, దామెర రతన్, జన్ను కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**నడికుడ :** సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను మంగళవారం నడికూడ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. అనంతరం దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ సోమవారం మంచిర్యాల బిఆర్ఎస్ పార్టీ విస్తతస్థాయి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన, ఆయన అధికార పార్టీలో ఉన్నట్లు భ్రమలో ఉండి మాట్లాడడం సరైంది కాదని, ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో కాంగ్రెస్ కార్యకర్తలు మీకు దేహశుద్ధి చేయడం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహాల్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్ల నవీన్, సోషల్ మీడియా మండల కో- ఆర్డినేటర్ కోడెపాక ప్రశాంత్, మండల యూత్ అధ్యక్షులు అప్పం కుమార స్వామి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వనపర్తి నవీన్, మండల కోశాధికారి తలగంప రాజు, మండల యువ నాయకులు పాడి వివేక్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు బొట్ల రవీందర్,గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి జీల శ్రీనివాస్, పలు గ్రామాల కమిటీ అధ్యక్షులు చాడా రవీందర్ రెడ్డి, బల్లు రమేష్, దేవు రమేష్, బందెల దామోదర్, మొగిలి, సురేందర్, విజేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పరకాల :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సంఘటన మంగళవారం బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దగ్నం చేశారు . ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం వారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేయడం నీచమైన సంస్కతి అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి ,అర్హత బాల్క సుమన్ కు లేదని మండిపడ్డారు .టిఆర్ఎస్ నాయకులు కేసీఆర్, కేటీఆర్ ల పెంపుడు కుక్క బాల్క సుమన్ అని అన్నారు. రాష్ట్రంలో బాల్క సుమన్ ఎక్కడ ఏ ప్రాంతంలో తిరిగిన చెప్పుల దండలతో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలుగూరి రాజేశ్వరరావు, రంజాన్ అలీ ,పూజారి సాంబయ్య ,బొచ్చు భాస్కర్ , సాల్మన్, నాగరాజు, రాజిరెడ్డి, సతీష్, వేణు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**గీసుగొండ :** బాల్క సుమన్ సోమవారం రేవత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు స్పందిస్తూ మండలంలోని కొనయమాకుల వద్ద మండల పార్టీ అధ్యక్షుని అధ్యక్షతన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టి బొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వాక్యాలకు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సాయిల్ ప్రభాకర్,గీసుకొండ మండల ప్రధాన కార్యదర్శి కూసంరమేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ నాగారం స్వామి, యూత్ మండల అధ్యక్షుడు ఆకుల రుద్రప్రసాద్,వెంకటేష్,బద్ర నాయక్, నర్సింగ, రాంబాబు, నాగరాజు, ప్రవీణ్, కొమ్ముసబిత, అనసూర్య, రాజు, అనిల్, మద్రికాంతి, నాగయ్య, సంతోష్, రమేష్, అభిలాష్, మోహన్, వేంకటేశ్వరులు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**కాశిబుగ్గ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వాక్యాలను నిరసిస్తూ మంగళవారం కాంగ్రెస్ నాయకులు18వ డివిజన్ చింతల్ బ్రిడ్జి వద్ద బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా 18వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జన్ను వివేక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు తమ అధికారం పోయిందన్న అక్కసుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వాక్యాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కొక్కటిగా బయటకు తీస్తుండడంతో బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్ను రవి, ఈసంపల్లి ప్రభాకర్, రమేష్, సురేష్, లాజర్, సెబాస్టియన్, జాషువా, సదానందం, మోజెస్, భాస్కర్, సర్వర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

**సంగెం :** చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బి అర్ ఎస్ పార్టీ నాయకులు బాల్క సుమన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోలేటి మాధవరెడ్డి డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మండలం కేంద్రంలో మంగళవారం బాల్క సుమన్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్ మాట్లాడుతూ బాల్క సుమన్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బేషరతుగా రేవంత్ రెడ్డికి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా అంతకన్నా హీనంగా మాట్లాడగలరని అది సంప్రదాయం కాదని అన్నారు.విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని కాని పిచ్చి పిచ్చిగా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు,మండల మహిళ అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్యారాణి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పాల కవిత,కిసాన్ సెల్ అధ్యక్షుడు అచ్చ నాగరాజు,ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుండేటి రాజు, సీనియర్ నాయకులు జనగాం రమేష్,మాజి ఎం పి పి బొమ్మల కట్టయ్య, నాయకులు నరసింహనాయక్,జున్న రాజమల్లు,మాజీ సర్పంచులు ఇండ్ల రవి,పోతుల ప్రభాకర్,ఎల్లయ్య,పెద్దగొని లక్ష్మి నారాయణ,మండల ఉపాధ్యక్షుడు గుల్లపల్లి చంద్రశేఖర్, దండ నరేష్, సదిరం చంద్రమౌళి, వివిధ గ్రామాల అధ్యక్షులు,మెట్టుపల్లి భాస్కర్,సంగెం గ్రామ అధ్యక్షులు గుండేటి రాజేష్, ఆగపాటి రామకష్ణ, పబ్బోజు సత్యం, గుగులోతు స్వామీ, బొమ్మలా పెద్దస్వామి, కట్ల నాగరాజు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,కార్యకర్తలు,తది తరులు పాల్గొన్నారు.

















## ప్రజల భాగస్వామ్యంతోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దా : మంద సతీష్

**నవతెలంగాణ-వర్ధన్నపేట**

ప్రజల సంపూర్ణ భాగస్వా మ్యంతోనే కడారిగూడెం గ్రామా నికి జాతీయ స్థాయి అవార్డులు దక్కాయని, అందుకు గ్రామ ప్రజ లకు, మహిళా సంఘాల ప్రతి నిధులకు రుణపడి ఉంటానని తాజామాజీ సర్పంచ్ మందసతీష్ అన్నారు. మంగళవారం మండలంలోని కడారిగూడెంలో వ్యవసాయ అధికారి రామ్ నరసయ్య గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన జీపి పాలకవర్గం ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో సర్పంచ్ సతీష్ తో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను అధికారులు, సిబ్బంది, ప్రజలు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేశారు.



ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి ఏవో రామ నరసయ్య, డిఆర్డిఏ సెర్ప్ సిసి గోలి కొమురయ్యలు మాట్లాడుతూ సర్పంచ్ సతీష్ 2019 నుండి 2024 వరకు గ్రామ అభివృద్దే ధ్యేయంగా నిరంతరం శ్రమించి కడారి గూడెం గ్రామానికి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో తగిన గుర్తింపు తీసుకురావ డానికి చేసిన కృషి అభినందనీయమని ఆయన చేసిన సేవలను కొనియాడారు. సతీష్ మాట్లాడుతూ పదవి విరమణ కేవలం పదవికేన న్నారు. ఈ సమావేశంలో పంచాయతీ వార్డుసభ్యులు కో-ఆప్షన్ మెంబర్లు కార్యదర్శి ఇనుగాల రాజు, గాదె మాధవి, పింగిలి విజయ లక్ష్మి, మహేందర్ రెడ్డి, చెన్న సమ్మక్క, హెచ్‌ఎం భూపాల్, పద్మ దేవరాణి , రాధిక, మందకుమార్, వివోఏ గాదే హైమా భాగ్య సంధ్యలేదెళ్ల రాజులు పాల్గొన్నారు.

## చౌటపల్లిలో యూత్ ఆధ్వర్యంలో గ్రామీణ కబడ్డీ క్రీడోత్సవాలు

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండలంలోని చౌటపల్లిలో ఈనెల 9,10,11 తేదీల్లో చౌటపల్లి యూత్ ఆధ్వర్యంలో నియోజకవర్గం స్థాయి గ్రామీణ కబడ్డీ టోర్న మెం ట్ క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గౌరారపు శ్రీని వాస్, గౌరారపు నరేష్,చెన్నూరి కార్తీక్ లు తెలిపారు. ఈ క్రీడల్లో వర్ధన్న పేట నియోజకవర్గం పరిధిలోని ఆయా గ్రామాల యువకులు మాత్ర మే పా ల్గొనాలని నిర్వాహకులు తెలిపారు. పూర్తి వివరాలకు 990858195 2, 8374746018, 9959526228, 9010003135, 901093 3265 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలి

- ఏఈ తరుణ్‌కుమార్



**నవతెలంగాణ-హసన్‌పర్తి**

విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి తమ పూర్తి సహాయసహకారాలు అందించాలని విద్యుత్ ఏఈ తరుణ్‌కుమార్ సూచించారు. చింతగట్టు, నాగారం సబ్‌స్టేషన్‌లతో పాటు ఇతర సబ్‌స్టేషన్‌ల పరిధిలో ఉన్న విద్యుత్ వినియోగదారులు బిల్ కొట్టే వారు ఇంట్లో అందుబాటులో లేని పక్షంలో విద్యుత్ మీటర్ వద్ద సంబంధిత వివరాలను ఒక తెల్ల పేపర్‌పై రాసి మీటర్‌పై అంటించాలని సూచించారు. ప్రతి విద్యుత్ వినియోగదారుడు తన సెల్ నెంబర్‌తో పాటు రేషన్, ఆధార్ కార్డు నెంబర్‌లను బిల్ కొట్టేవారికి తెలిసేవిధంగా మీటర్‌పై అందుబాటులో వివరాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

## సఖి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**నవతెలంగాణ-శాయంపేట**

సఖి కేంద్రం అందించే సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కేస్ వర్కర్ వినీల అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలో మంగళవారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సఖి వన్ స్టాప్ కేంద్రంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సఖి కేంద్రం ముఖ్య ఉద్దేశాలు అందించే సేవలను వివరించారు. కౌన్సిలింగ్, వైద్య, న్యాయ, పోలీస్ సహాయాలతో పాటు, తాత్కాలిక వసతి సఖి కేంద్రాలలో అందజేస్తుందని, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గృహహింస చట్టం గురించి వివరించారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో 181 కాల్ చేసి తక్షణ సహాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేసు వర్కర్ హరిత, వివో, ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక



**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

మంగళవారం రోజున హనుమకొండ 2వ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గుండ్ల సింగారం భగత్ సింగ్ నగర్ లో పర్యటించి రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు నీటి సమస్య మీద ప్రజలతో చర్చించి అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. తదనంతరం బీఆర్ఎస్ పార్టీ నుంచి సుమారు 100 మందిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్, భగత్ సింగ్ కాలనీ అధ్యక్షుడు దాసు, 2వ డివిజన్ అధ్యక్షుడు రఘు, మాజీ కార్పొరేటర్ బానోత్ కల్పన, హనుమకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెల్పుల అనిల్, మీడియా ఇంఛార్జి పుట్ట తిరుపతి, కోశాధికారి కృష్ణ, యువకులు వివిధ ప్రజాప్రతినిధులు మహిళ సోదరిమణులతో పార్టీలో చేరిన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ఆరోపణలు మానుకోవాలి



**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

తనపై కొంతమంది కావాలని అసత్య ప్రచారాలు చేస్తున్నారని అసత్య ప్రచారాలు చేసే వ్యక్తులు వాస్తవలు తెలుసుకొని మాట్లాడాలని భగత్ సింగ్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షుడు మందమల్లేశం అన్నారు. మంగళవారం భగత్ సింగ్ కాలనీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మల్లేశం మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని పేదలకు పంచి గూడు కల్పించి కాలనీ ఏర్పాటు చేయడంతో పాటు అభివద్ధి కోసం అహర్నిశలు కషి చేశాను కానీ ఎలాంటి అవినీతి చేయలేదని అన్నారు. తనపై కావాలనే కొంతమంది అసత్య ప్రచారాలు చేయడం బాగా కలిగిస్తుందన్నారు. తను ఏదైనా తప్పు చేసి ఉంటే విచారణ చేసి చర్యలు తీసుకోవాలి కానీ పదే పదే నిందించడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. కాలనీ వాసులందరూ ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం పనిచేసుకుందాం అని కాలనీ వాసులకు పిలుపునిచ్చారు.ఇప్పటికైనా కాలనీ వాసులందరూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోకుండా కాలనీ అభివద్ధి కోసం కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణ ప్రాంగణాన్ని పరిశీలించిన అధికారులు



**నవతెలంగాణ-ఆత్మకూరు**

దేశంలోనే రెండవ కుంభ మేళగా పిలవబడుతున్న ప్రసిద్ధిగాంచిన సమ్మక్క సారలమ్మ మేడారం జాతర కు భక్తులు వెళ్లేందుకు కోసం ఆర్టీసీ అధికారులు ఆత్మకూరు బస్టాండ్ ను పరిశీలించారు. మంగళవారం సికింద్రాబాద్ డిప్యూటీ ఆర్ఎం ఎస్ భీమిరెడ్డి, డిప్యూటీ ఆర్ఎం సురేష్ చౌహాన్, రాణిగంజ్ డిఎం లక్ష్మీ ధర్మ, సీఐ మేడ్చల్, ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మకూర్ బస్ స్టేషన్ ను పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఆర్మూర్ డిపో ఆర్టీసీ స్పెషల్ బస్సులను నడిపించామని, గత సంవత్సరం రాణిగంజ్ స్పెషల్ బస్సులను నడిపామని అదే విధంగా ఈ సంవత్సరం కూడా రాణిగంజ్ బస్ డిపో నుండి 40 స్పెషల్ బస్సులను కేటాయించామన్నారు. జాతర మూడు రోజుల ముందు నుండే స్పెషల్ బస్సులు నడపబడతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆత్మకూర్ ,శాయంపేట, దామేర, రేగొండ, గీసుగోండ మండలాలకు చెందిన ప్రయాణికులు భక్తులు వినియోగించుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ టు డిపో కండక్టర్ గుండెబోయిన రమేష్, సికింద్రాబాద్ రాణిగంజ్ డిపోకు చెందిన ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ గాదె సమ్మయ్యకు సన్మానం

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

కాకతీయ యూనివర్సిటీలో ప్రొఫెసర్ ఫార్మసీ డీన్ గాదె సమ్మయ్య కు గవర్నమెంట్ డాక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొంగురమేష్ ఇటీవల డిన్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ సమ్మయను ఘనంగా సన్మానించడం జరిగింది. డాక్టర్ బొంగు రమేష్ మాట్లాడుతూ ఆచార్య డీను గా సమ్మేను ప్రత్యేకంగా సన్మానించి బీఫార్మసీ ఇన్ ఫార్మసీ రిసర్చ్ స్కాలర్లతో సమావేశమై నేను మీ ఫార్మసీ పూర్వవిద్యార్థిని ఆరోగ్య రంగంలో ఫార్మిస్ పాత్ర చాలా ముఖ్యమైనదని ఫార్మసిస్టుల చేతమందులు డిస్పెన్స్ చేయబడినచో ప్రజల ఆరోగ్యానికి 100శాతం భద్రత ఉంటుందని ఈ భద్రత ఉండాలంటే అది ఫార్మర్ శిష్యుల పైన ఆధారపడి ఉందని అందుచేత మీరు మీ యొక్క అమూల్యమైన ఫార్మసిస్ట్ సర్టిఫికెట్ ని కిరాయికి ఇవ్వద్దని ఆరోగ్యాన్ని పరిరక్షించాలని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్ రావు, డాక్టర్ రజినీకాంత్, డాక్టర్ రాజ్ మోహన్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# అవగాహనతోనే బాల్యవివాహాలు,అక్రమ రవాణాకు అడ్డుకట్ట




**నవతెలంగాణ-సుబేదారి**

బాల్య వివాహాలు, బాలికల అక్రమరవాణా నిర్మూలన, బాలికలపై లైంగిక హింస, పర్యవసానాలపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తే వాటి నివారణ సాధ్య పడుతుందని, ప్రతి ఒక్కరూ విధిగా అవగాహన కల్పించి బాలల స్నేహ పూర్వక సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ అన్నారు. మంగళవారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, బాలల అక్రమ రవాణా, బాలల లైంగిక హింస, వేదింపులు నివారణ అంశంపై జిల్లాలోని హనుమకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడి టీచర్లకు, ఐసిడిఎస్ సూపర్వైజర్లకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కన్సల్టేషన్ కార్యక్రమం సుబేదారి లోని అసుంతా భవన్‌లో జరిగింది.

ఎఫ్ఎంఎం సాంఘీక సేవాసంస్థ కో-ఆర్డినేటర్ బత్తుల కరుణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీడబ్ల్యూవో కే మధురిమ మాట్లాడుతూ చిన్న చిన్న సాకులతో, ఆర్థిక లేమి కారణాలతో ముక్కు పచ్చలారని పిల్లలకు పెళ్లిల్లుచేసి వారి భవిష్యత్ జీవితాన్ని నాశనం చేస్తున్నారని, ఇలాంటి హేయమైన, చట్టవిరుద్ధమైన కార్యక్రమాలకు పాల్పడవద్దని ఆమె అన్నారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, అంగన్వాడి టీచర్లు, స్వచ్ఛంద సంస్థలు, బాలల పరిరక్షణ కమిటీలు, నిరంతరం పర్యవేక్షణ, అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తే బాలల హక్కులకు భంగం కలిగే ఎలాంటి చర్యలకైనా అడ్డుకట్ట వేయచ్చని, ఆ దిశలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. పిల్లలకు విద్యను ఆయుధంగా అందించి వారికి దిశా నిర్దేశనం చేయాలని పిలుపునిచ్చారు. బాల్యవివాహాలను ప్రోత్సహించినా, బాల్య వివాహాలను జరిపినా సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని సంబంధిత బాల్య వివాహ నిరోధక అధికారులకు సూచించారు.

తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధి బాలికల పాఠశాల ద్వారా పేద పిల్లలకు ఉచిత గురుకుల విద్యను అందించి కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా విద్యనందిస్తున్నదని, సంక్షేమ గురుకుల పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి ఉన్నత చదువులు చదివించాలని ఆకాంక్షించారు. గ్రామస్థాయిలో రక్షణ సంరక్షణ అవసరమున్న పిల్లలను గుర్తించి వారి సమస్యల పరిష్కారం కోసం బాలల పరిరక్షణ కమిటీలు కృషి చేయాలని, బాలల హక్కుల పరిరక్షణలో కమిటీలు క్రియాశీలకంగా,బాధ్యతాయుతంగా, పారదర్శకంగా పనిచేయాలని అప్పుడే బాలల రక్షణ సంరక్షణ సాధ్యపడుతుందని హితవు పలికారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు మాట్లాడుతూ పిల్లలు సామాజిక మాధ్యమాల ప్రభావాలకు లోను కాకుండా ప్రతి తల్లి తండ్రి జాగ్రత్తలు తీసుకోవాలని, కుటుంబ వ్యవస్థ ప్రధానమని ఆశించిన మార్పు రావాలంటే అది కుటుంబం నుండే రావాలని అన్నారు. సభ్యత సంస్కారం చిన్ననాటి నుండే అలవర్చుకున్న పిల్లలు వారి భవిష్యత్తు దిశా నిర్దేశం చేసుకుంటారని అన్నారు.

ఈ కార్యక్రమంలో డీసిపివో పి సంతోష్ కుమార్ , చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, సోషల్ వర్కర్ మెరుగు శ్రీనివాసులు, జిల్లా మహిళా సాధికారత కేంద్రం లిటరసీ కో ఆర్డినేటర్ స్వర్ణలత, ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ ప్రోగ్రాం అధికారి ఎర్ర శ్రీకాంత్, అజయ్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ఈవీఎంల మొదటిదశ తనిఖీ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్





**నవతెలంగాణ-వరంగల్**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని కొనసాగుతున్న ఈవీఎం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీ (ఎఫ్ఎల్సీ) ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్వరలో జరిగే లోకసభ ఎన్నికల దష్ట్యా ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ ఈనెల 5 నుండి 14వ తేదీ వరకు కొనసాగుతుందని అన్నారు. ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో జరుగుతున్నదని, ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలోని వరంగల్‌తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజక వర్గాలకు సంబంధించిన ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ లో 1906 బ్యాలెట్ యూనిట్లు, 1262 కంట్రోల్ యూనిట్లు, 1219 వివి ప్యాట్ల ను అధికారులు సాంకేతిక నిపుణులు తనిఖీ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎఫ్ఎల్సి నిర్వహిస్తున్న 9 మంది ఈసిఐఎల్ ఇంజినీర్లు, అధికారులు, సాంకేతిక నిపుణులతో ఇప్పటివరకు చేపట్టిన ప్రక్రియను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వాసు చంద్ర, తహశీల్దార్లు ఇక్బాల్,నాగేశ్వర్ రావు, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ, నాయబ్ తహశీల్దార్లు , ఎన్నికల విభాగం సిబ్బందితోపాటు ఈసీఐఎల్ ఇంజనీర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






## మున్సిపల్ చైర్‌పర్సన్‌పై నేడే అవిశ్వాసం

**నవతెలంగాణ-వర్ధన్నపేట**

వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ, వైస్ చైర్మన్ ఎలేందర్ రెడ్డిలపై అవిశ్వాస తీర్మాన సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఇసంపెల్లి జోనా మంగళవారం తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ, వైస్ చైర్మన్ కోమల ఎలేందర్ రెడ్డి లపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని వర్ధన్నపేట మున్సిపల్ కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు వరంగల్ ఆర్డిఓ వాసు చంద్ర, జిల్లా కలెక్టర్ కు జనవరి 11న వినతిపత్రం అందజేశారు. అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టి చైర్ పర్సన్ వైస్ చైర్మన్ లను తొలగించాలని కోరుతూ కలెక్టర్ కు వినతిపత్రంలో ఇచ్చిన ఫిర్యాదు ఫిర్యాదు వినతిపత్రంలో 1వ వార్డు కౌన్సిలర్ సమ్మెట సుధీర్ (కాంగ్రెస్) 3వ వార్డు కౌన్సిలర్ కొండేటి అనిత (బిజెపి) 4వ వార్డ్ కౌన్సిలర్ భూక్య సరిత (కాంగ్రెస్) 5వ వార్డ్ కౌన్సిలర్ బానోత్ అనిత (బిఆర్ఎస్) 7వ వార్డు కౌన్సిలర్ పాలకుర్తి సుజాత (బిఆర్ఎస్) 8వ వార్డు కౌన్సిలర్ కోదాటి పద్మ (బిఆర్ ఎస్) 9వ వార్డు కౌన్సిలర్ మంచాల రామకృష్ణ (బిఆర్ఎస్) 10వ వార్డు కౌన్సిలర్ తుమ్మల రవీందర్ (బిఆర్ఎస్) 12వ వార్డు కౌన్సిలర్ పూజారి సుజాత (బిఆర్ఎస్) సంతకాలు చేసి కలెక్టర్ కు అందజేశారు. కౌన్సిలర్ ఇచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని పరిశీలించిన అధికారులు బుధవారం ఉదయం 11 గంటలకు వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో ప్రెసిడెంట్ అధికారి వరంగల్ ఆర్డిఓ వాసు చంద్ర అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఈ.జోనా తెలిపారు. కౌన్సిలర్లు సమయపాలన పాటించి నియమ నిబంధనలను అనుసరించి ఉదయం 11 గంటలకు అవిశ్వాస తీర్మాన సమావేశానికి హాజరు కావలసిందిగా ఆయన కోరారు.

## సీఎం అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- వర్ధన్నపేట జెడ్పీటీసీ మార్గం బిక్షపతి



**నవతెలంగాణ-వర్ధన్నపేట**

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి చావు అంచులు దాక వెళ్లి రాష్ట్రాన్ని సాధించిన చంద్రశేఖర్ రావు తొమ్మిది సంవత్సరాల ఆర్ నెలల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగిన మా నాయకుడి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం పై వర్ధన్నపేట జడ్పిటిసి మార్గం బిక్షపతి తీవ్రంగా ఖండిస్తున్నాము అని అన్నారు. వర్ధన్నపేట కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు తూళ్ల.కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు పులి.శీను ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట జడ్పిటిసి మార్గం బిక్షపతి మాట్లాడుతూ మా నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావుపైన రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను పూర్తిస్థాయిలో ఖండిస్తున్నామన్నారు. తొమ్మిది సంవత్సరాల ఆర్ నెలల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగి ఏ ఒక్క ప్రతిపక్ష నాయకుడిని కూడా అవహేళనగా మాట్లాడలేదు అన్నారు, తెలంగాణ రాష్ట్రాన్ని అనాతి కాలంలోనే దేశంలోనే ఒక నెంబర్ వన్ రాష్ట్రంగా అటు అభివద్ధిలోనూ,సంక్షేమంలోనూ ముందుకు తీసుకెళ్లిన ఘనత గౌ,, కేసీఆర్ కు దక్కుతుంది అని చెప్పారు. కెసిఆర్ కొట్లాట తెచ్చిన తెలంగాణలో నువ్వు ముఖ్యమంత్రి అవ్వడం జరిగింది అలాంటి నువ్వు కేసీఆర్ కించపరిచి మాట్లాడదాం నీ విజ్ఞతకే వదిలేస్తాం అన్నారు.

గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మీ కాంగ్రెస్ ప్రభుత్వం జల యజ్ఞం తో ధన యజ్ఞం చేసుకున్న చరిత్ర మీది, మీ ప్రభుత్వంలో ఐపిఎస్ లను జైల్లో పెట్టిన నీచమైన చరిత్ర మీ కాంగ్రెస్ పార్టీది అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఒక సంస్కృతి ఉంది నీ పార్టీ ఢిల్లీలో చేసే చెంచా రాజకీయాలను స్వచ్ఛమైన తెలంగాణ రాష్ట్రంలో రుద్ద వద్దని ఒకవేళ ఇదే కొనసాగితే నీ సీల్డ్ కవర్ పోస్ట్ ఉస్ట్ అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిలివెరు కుమారస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, మాజీ మండల మహిళ అధ్యక్షురాలు బొచ్చు జ్యోతి యాదగిరి, కన్నం కుమారస్వామి, కొండేటి.భాస్కర్, కంజార్ల రవీందర్, పిట్లల రాజు, మల్లెపాక భాస్కర్, నందిపాక భాస్కర్, పాక సుజాత, సింది సాయిలు, కొండేటి రాజు, పసునూరి రమేష్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

**నవతెలంగాణ-హనుమకొండ**

పలు పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చే యాలని నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి లు అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయ సమావేశ మందిరంలో వారు జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలో కుడా ఆధ్వర్యంలో స్మార్ట్ సిటీ పథకం కింద కొనసాగుతున్న భద్రకాళి, వడ్డేపల్లి బండ్ సుందరికరణ, అభివృద్ధి, డ్రైన్స్, అంతర్గత రహదారులు, కల్వర్టు లు, తదితర అభివద్ధి పనుల పురోగతిని సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో బల్దియా ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, కుడా భీమ్రావు జీడబ్ల్యూఎంసీ ఈఈ రాజయ్య, డీఈలు రవి కుమార్, సంతోష్‌బాబు పాల్గొన్నారు.





## చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షుడిగా ఖుర్షీద్

**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

కాంగ్రెస్ పార్టీ చిరు వ్యాపారస్తుల అధ్యక్షుడిగా హనుమకొండ ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఖుర్షీద్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా ఖుర్షీద్ మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులకు ఎప్పుడు అందుబాటులో ఉండి వారి వ్యాపార అభివద్ధి కోసం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమాన్, మైనార్టీ జిల్లా చైర్మన్ అజీజ్ ఖాన్, 9 వ డివిజన్ అధ్యక్షులు పులి రాజ్, 4వ డివిజన్ సయ్యద్ గౌస్ , 10వ డివిజన్ యాకూబ్, అభిద్ అలీ , హస్గర్, హాజీ, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా దిలీప్

**నవతెలంగాణ-కమలాపూర్**

అంబేద్కర్ యువజన సంఘం శాఖ అధ్యక్షులుగా గోల్కొండ దిలీప్‌ను ఎన్నుకున్నట్లు అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లంపల్లి షెడ్రక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ మంగళవారం తెలిపారు. అంబాల అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షులుగా గోల్కొండ దిలీప్ ఉపాధ్యక్షులు జేరిపోతుల పథ్వీరాజ్, కుమ్మరి శంకర్, ప్రధాన కార్యదర్శి మాట్ల విజేందర్, కార్యదర్శి గోల్కొండ ఆనందరావు, కుమ్మరి కష్ణస్వామి, సంయుక్త కార్యదర్శి జేరిపోతుల శివ, కోశాధికారి కుమ్మరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి గోల్కొండ బిక్షపతి, జేరిపోతుల నరేష్, గౌరవాధ్యక్షులుగా జేరిపోతుల రమేష్ మాజీ ఎంపిటిసి గౌరవ సలహాదారులు జేరిపోతుల బిక్షపతి, మాజీ సర్పంచ్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు.



## జీటీఏ జిల్లా ఉపాధ్యక్షుడిగా సాంబమూర్తి



**నవతెలంగాణ-కాజీపేట**

కాజీపేట పట్టణానికి చెందిన సీనియర్ ఉపాధ్యాయులు పెరుమాండ్ల సాంబమూర్తి ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జీటీఏ) వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనారు. ప్రస్తుతం ఆయన వరంగల్ నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రైల్వే గేటు లో సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ గా విధులను నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లుగా ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జీటిఏ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమాకా నికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు కాసం ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ దుర్గం రవి, జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.